

9లో

## దంచికొట్టిన భారీ వర్షం

మహబూబాబాద్, డోర్నకల్‌లో ఆగిన పలు రైళ్లు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 30 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## మనసంతా... ములుగు జిల్లాకు రెడ్ అలర్ట్

# మొంథా దిగులే...!

- తక్షణ సహాయం టోల్ ఫ్రీ నెంబర్ 18004257109
- 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని
- వాతావరణ శాఖ హెచ్చరిక
- తుఫాను గాలి వాటానికి నేల కొరుగుతున్న వరి పైర్లు
- రెక్కల కష్టమంతా తుఫాను పాలవుతోందని దిగులు
- తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలనీ
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశాలు.
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : మొంథా తుఫాను ప్రభావం ములుగు జిల్లాలో అత్యధికంగా ఉంటుందన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలతో రైతులు ప్రజల మనసంతా... మొంథా దిగులుతోనే భయంగా ఉన్నారు.ఈ తుఫాను ప్రభావం జిల్లాలో రెడ్ అలర్ట్ లో ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.గత వారం రోజులుగా కురుస్తున్న చెదురు మధురు జల్లులతో దిగులు చెందుతున్న రైతులు మొంథా తుఫాను ప్రభావంతో చేతికొచ్చిన పంటలు నీటి పాలవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ క్రమంలో తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలనీ జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదేశాలు జారీ చేశారు.ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ.తక్షణ సహాయంకి కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కి సమాచారం అందించాలన్నారు.

### మొంథా తూఫాన్ దెబ్బకు

## నీట మునిగిన నగరం

కుండ పోత వర్షానికి కాలనీలు జలమయం.. బస్టాండ్ జలమయం, రైల్వే స్టేషన్లో రాకపోకలు బంద్.. యేండ్లు గడిసినా నగరంలో మారని పరిస్థితులు.. జలదిగ్బంధంలో గ్రేటర్ వరంగల్ మహా నగరం

2లో





### వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు

# అప్రమత్తంగా ఉండాలి

**తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి.. జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ.. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త : వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

2లో

## మొంథా తూఫాన్ దెబ్బకు
# నీట మునిగిన నగరం

**కుండ పోత వర్షానికి కాలనీలు జలమయం**

**బస్టాండ్ జలమయం, రైల్వే స్టేషన్లో రాకపోకలు బంద్**

**యేండ్లు గడిసినా నగరంలో మారని పరిస్థితులు**

**జలదిగ్బంధంలో గ్రేటర్ వరంగల్ మహా నగరం**

**వరంగల్ సిటి అక్టోబర్29 ప్రభాతవార్త :** మొంథా తుపాన్ దెబ్బకు గ్రేటర్ వరంగల్ మహానగరం జలదిగ్బంధంకు గురైంది. ఓరుగల్లు నగరం నీట మునగడం పలు కాలనీలు వాగులు వంకలను తలపించడంతో పాటు వరంగల్ బస్టాండ్, పలు రైళ్ళ రాకపోకలు నిలిపివేశారు. జాతీయ రహదారులపై రాకపోకలకు సైతం నగర వాసులు ఇబ్బందులకు గురయ్యారు. బుదవారం ఉదయం నుండి మొంథా తుపాను ప్రభావంతో ఏడ తెరిపి లేకుండా కురుసున్న భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగి పోయాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వరంగల్ బస్టాండ్ రైల్వే స్టేషన్లో పలు రైళ్లను నిలిపివేశారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అప్రమత్తమై అత్యవసరం అనుకుంటే తప్ప బయటికి రాకూడదని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. అధికారులు సైతం పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యాటించి ప్రజలను అవసరం అనుకుంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని కోరారు. ప్రభుత్వాలు మారిన ఏండ్లు గడిచినా వరంగల్ నగర పరిస్థితులు మారడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.వరంగల్ చౌరస్తా,పోచమ్మ మైదన్,కాశి బుగ్గరంగల్ నగరంలో నిత్యం రద్దీగా ఉండే వరంగల్ చౌరస్తా, పోచమ్మ మైదన్, కాశిబుగ్గ ప్రాంతాల్లో వర్షం నీరు చేరడం జనావాసాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడడం వ్యాపారస్తులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ ప్రాంతాలకు ప్రతి వీధులు, నాలాలు నీటమునిగి బయానక పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల పురాతన గోడలు కూలి రోడ్డు మీద పడటంతో, రోడ్డు మీద నుండి వెళ్లాలంటే ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలు నాళాలు కుదించుకు పోవడం రోడ్లపైకి వర్షాలు చేరాయని నగర వాసులు ఆరోపించారు.రంగసాయిపేట, నాయుడు పంపు, అర్టిఎ సర్కిల్వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి జలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మిల్స్ కాలనీ, శివనగర్, నాయుడు పంపు, అర్టిఎ సర్కిల్ ఏరియాల్లో మూడు అడుగుల లోతు వరకు నీరు చేరాయి. ఇండ్లల్లోకి నీరు చేరడంతో రోజంతా ఇంటిలోనే ఉండిపోయారు.



# మనసంతా... మొంథా దిగులే...!

*ములుగు జిల్లాకు రెడ్ అలర్ట్*

*తక్షణ సహాయంకి కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ 18004257109*

*60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు*

*వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక*

*తుఫాను గాలి వాటానికి నేల కొరుగుతున్న వరి పైర్లు*

*తుఫాను ప్రభావంతో నష్టాల ముంగిట రైతులు*

*రెక్కల కష్టమంతా తుఫాను పాలవుతోందని దిగులు*

*తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలనీ*

*జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదేశాలు.*

*ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన*

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** మొంథా తుఫాను ప్రభావం ములుగు జిల్లాలో అత్యధికంగా ఉంటుందన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలతో రైతులు ప్రజల మనసంతా... మొంథా దిగులుతోనే భయంగా ఉన్నారు.ఈ తుఫాను ప్రభావం జిల్లాలో రెడ్ అలర్ట్ లో ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.గత వారం రోజులుగా కురుస్తున్న చెదురు మధురు జల్లులతో దిగులు చెందుతున్న రైతులు మొంథా తుఫాను ప్రభావంతో చేతికొచ్చిన పంటలు నీటి పాలవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ క్రమంలో తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలనీ జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అదేశాలు జారీ చేశారు.ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ.తక్షణ సహాయంకి కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కి సమాచారం అందించాలన్నారు.



**గంటకు 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు.**

వరి పంట కోతకు వచ్చి,పత్తి తీయటానికి వచ్చి, మొక్కజొన్న నూర్పడి చేసి ఉంది.ఈ క్రమంలో తుఫాను ప్రభావం జిల్లా రైతుల అధికంగా ఉండనుంది.వరి1లక్షా 25 వేల ఎకరాలు,పత్తి 23 వేల ఎకరాలు,మొక్కజొన్న 8 వేల ఎకరాలు,మిర్చి 25 వేల ఎకరాల పంట ములుగు జిల్లాలో ప్రస్తుతం సాగులో ఉన్నాయి.తుఫాను హెచ్చరికతో ప్రజల మనసు నిండా మొంథా మబ్బులే కమ్మి ఉన్నాయి.ఈ పరిస్థితులలో సాధారణ ప్రజలు ఇళ్లలో నుండి బయటకు వచ్చే పరిస్థితులు కూడా లేకుండా ఈదురు గాలులతో కూడిన ఎడతెరిపిలేని వర్షం పడుతుంది. సుమారు గంటకి 60 కిలోమీటర్ల వేగంతో వేస్తున్న ఈదురు గాలులతో కోతకు వచ్చిన వరి పంట నేలమట్టమయింది. స్వల్పకాలిక రకాలు సాగుచేసిన రైతులు ఇప్పటికే వరి పంట నూర్పిడి చేసి ధాన్యం విక్రయానికి సిద్ధంగా ఉన్నారు. కల్లాల్లో పట్టాల కింద ధాన్యం దాచుకున్నారు.

**ఈ తుఫాను వల్ల ఆ ధాన్యం కిందికి వర్షపు నీరు పోయి తడిసి ముద్దయింది.అండెం.విజయ్**

వరి పంట సాగు రైతు.అప్పు తెచ్చిన డబ్బులు పెట్టి 10 ఎకరాల వరి పంట కవులకి సాగు చేశాం.10 రోజులలో వరి కోతకు వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యం సాగుకి బోనస్ ప్రకటించడంతో, సన్న ధాన్యం వరి సాగుకు కొంత ఖర్చు ఎక్కువైనా భారం అనుకోకుండా బోనస్ వస్తుందన్న భరోసాతో సన్న రకం సాగు చేసాం.కానీ ప్రస్తుత తుఫాన్ ప్రభావంతో వీస్తున్న గాలుల వల్ల పంట అంతా నేలకొరిగింది.తుఫాను ప్రభావం అధికంగా ఉంటే నేలపై పడిపోయిన వారి కంకులు మొలక వస్తుంది.దీనివలన సన్న ధాన్యం నాణ్యతగా దిగుబడి రాదేమోనని భయంగా ఉంది.

**ఇదే జరిగితే అధికంగా అప్పుల భారం అవుతోంది.**

**మల్లమ్మ పత్తి పంట సాగు మహిళా రైతు.**

పత్తి పంట చేతికి వచ్చే సమయంలో గత 20 రోజులుగా కురుస్తున్న చిన్న చిన్న వర్షాలకు పత్తి నాణ్యత పడిపోయింది.ఈ అకాల వర్షాల వల్ల పత్తికి సరియైన ధర రావడం లేదు. పంట చేను మీద ఉన్న పత్తి ఇప్పటికే కొంత నల్లగా మారింది. ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే చేను మీదే పత్తి పంట మొలకెత్తుతుంది. ఈ క్రమంలో పత్తి సాగు నష్టమే మిగిల్చేలా కనబడుతుంది. ఇంట్లో ఒక్క రూపాయి లేదు.వర్షాలు ఆగకపోతే నష్టం ఇంకా పెరుగుతుంది. పత్తి పంట సాగుతూ ఎకరానికి 30 వేల వరకు నష్టం వస్తుంది.

**మొంథా ముప్పు.. అప్రమత్తతే రక్షణ.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో బుధవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ,మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖఅధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు.అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.వర్షాల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా పనిచేస్తూ సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.లోతట్టు,నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చేపల వేటకి ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు.

# జలదిగ్బంధంలో హనుమకొండ

**అనేక ప్రాంతాల్లో ఇళ్ళలోకి వర్షం నీరు**

**హనుమకొండ బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ జామ్**

**మోంథా తుఫాన్ ఎఫెక్ట్**

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** మొంథా తుఫాన్ ఎఫెక్ట్ హనుమకొండ సిటీని అతలాకుతలం చేసింది. తుఫాన్ ఎఫెక్ట్ తో జనజీవనం స్తంభించింది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా హనుమకొండలో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా హనుమకొండ చౌరస్తా, హనుమకొండ బస్టాండ్, హయగ్రీవ చారి కాంపౌండ్, రాంనగర్ , రెవిన్యూ కాలనీ, సిటీలోని అనేక ప్రాంతాల్లో వర్షం కారణంగా ఇళ్లలోకి నీరు రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు గురయ్యారు. ఇప్పటికే అనేక చోట్ల రైళ్లు కొన్నిచోట్ల ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేసినట్లు రైల్వే మరియు ఆర్టీసీ అధికారులు తెలియజేస్తున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్లో ఇంటర్ సిటీ, డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్ ఇంకా అనేక రైళ్లు రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలియజేస్తున్నారు. తుఫాన్ ఎఫెక్ట్ కారణంగా అవసరం అయితే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రావద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్రజలకు అత్యవసర సేవల నిమిత్తం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూమ్ ద్వారా సేవలను 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ నెంబర్ 79819 75495 టోల్ ఫ్రీ నెంబర్ 18004251115 ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. వరదల కారణంగా అత్యవసర సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజలను కోరారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి**

**జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నద్ధంతో ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన ఉదృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికేడ్లు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. రోడ్డు రవాణా విద్యుత్ సరఫరాలో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులుచెరువులు కుంటలు నీటిమట్టలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. అత్యవసర సహాయం కొరకు ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676, విద్యుత్కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని మంత్రి కొండా సురేఖ కోరారు.



# రైతుకష్టం నీటిపాలు

### - కురిసిన భారీవర్షానికి నీటమునిగిన వరిపంట

### - ఆందోళనలో రైతన్నలు

*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

రాష్ట్రవాప్తంగా మొంథా తుఫాను కారణంగా పలుచోట్ల కురిసిన భారీ వర్షాలకు చెరువులు నిండు కుండలా మారగా వాగులు, వంకలు పొంగి





పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి.... దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీవర్షంతో పంటలు నీట మునిగి రైతులు నష్టపోయారు. అదేవిధంగా వరి పంటలు నీట మునగడంతో రైతన్నలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మండలంలో లోతట్టు ప్రాంతంలో వరిపంట సుమారు చాలా ఎకరాలు నీట మునిగిందని, రైతు కష్టం నీటి పాలయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలు కూడా కురిసిన భారీ వర్షానికి నీట మునగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# వర్షాలవల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - బీసీస సంక్షేమసంఘం డిమాండ్

*జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

నిన్నటి నుంచి కురుస్తున్న భారీవర్షాల కారణంగా జనగామ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పత్తి, వరి, కూరగాయలు, ఆకుకూరలు పూర్తిగా నీటమునిగిపోవడంతో రైతులు ఆర్థికంగా కుంగిపోయారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ సంక్షేమసంగం జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు అప్పు చేసి మరీ పంట పండిస్తే, ఇప్పుడు ఆ పంట మొత్తం తుఫాన్ ప్రభావంతో నాశనమైపోయిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల ఏడాది కష్టం క్షణాల్లోనీటిలో కలిసిపోయిందని, అప్పులు తీసుకుని పంటలు పండించిన రైతులు ఇప్పుడు నష్టంలో కూరుకపోయారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుని క్షేత్రస్థాయిలో సర్వేనిర్వహించి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తిచేశారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం...

### -- ఆందోళనలో రైతులు...

*వీణవంక, ప్రభాత వార్త:*

తుఫాన్ కారణంగా వీణవంక మండలంలో బుధవారం మధ్యాహ్నాం నుండి ఎరతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న పంటలు తడిచి ముద్దయి, వర్షపు నీటిలో మునిగి తీవ్ర నష్టం జరిగే ప్రమాదమున్నందున, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*తరిగొప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

మొంథా తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఎస్ఐ జి. శ్రీదేవి ప్రమాద హెచ్చరికలు చేశారు. తుపాన్‌తో చెరువులు, వాగులు మొదలగునవి నిండి పొంగి పొర్లుతున్నందున ప్రజలు జాగ్రత్తలు వహించాలని, ప్రయాణాలు సాధ్యమైనంత వరకు చేయకూడదని, రైతులు చెట్ల కింద తల దాచుకోవద్దని, పాత ఇండ్లలో ఉండకూడదని, పిల్లలుఆడుకోవటానికి చెరువుల వద్దకు తెలియకుండా వెళ్తారని తల్లిదండ్రులు పిల్లల్ని కనిపెట్టుకొని వుండాలన్నారు. తీవ్ర గాలులకు చెట్లు, కరెంట్ స్తంబాలు నెలకొరిగే ప్రమాదం ఉందని, ఇలాంటి ప్రమాదం జరిగితే పోలీసులకైనా, విద్యుత్ అధికారులకైనా వెంటనే సమాచారం అందించాలని సూచించారు.




# కులాలకు అతీతంగా ఆత్మీయతను చాటిన బావ బామ్మర్దుల సమ్మేళనం

*భీమారం, ప్రభాతవార్త :*

భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో బంధాలకు, అనుబంధాలకు కులమతాలు అడ్డుకావని నిరూపిస్తూ బుధవారం అద్భుతమైన ఆత్మీయ వేడుకకు వేదికైంది. కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కస్తూరి నాగరాజు సారథ్యంలో ఖిబావ బామ్మర్దుల ఆత్మీయ సమ్మేళనంఖి అత్యంత ఘనంగా నిర్వహించారు. నాగరాజు తమకు



వరుసకు బావ బామ్మర్దులు అయిన వారందరినీ వారు ఏ కులానికి చెందినవారైనా సరే ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారికి ఘనంగా సన్మానం చేసి, విందు ఇచ్చి తమ ఆప్యాయతను చాటుకున్నారు. గత 25 సంవత్సరాలుగా రాజలింగంపేట గ్రామ ప్రజలతో ఆయనకు ఉన్న గాఢమైన సత్సంబంధాల కారణంగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆత్మీయ వేడుకలో గజం శంకర్, ఎన్ఆర్ఐ మల్లేష్ కోరెపు, బండారి శేఖర్, క్యాతం సత్తిరెడ్డి, గంధ్ర సురేందర్ రావు, చిలివేరి భూమయ్య, అంబటి భూమయ్య, రమేష్, వోలవేని తిరుపతి, నేరెల్ల మహేష్ గౌడ్, రాజు, నారాయణ, సత్తయ్య, గంగారాం, రవి, బండపెల్లి సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :*


మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోని పోరుమల్ల, కాచారం, వల్లంపల్లి, ఒడ్యాడ్, గోవిందరం, గ్రామాలలో ఐకెపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద పంటను అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన సెంటర్లలోనే ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం వరి, మొక్కజొన్నను కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర ఇస్తుందన్నారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ఎమ్మార్వో మునీందర్, మండల వ్యవసాయ అధికారి అలీ, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, శేఖర్, సీనియర్ నాయకులు బద్దం రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి రాజారెడ్డి, దేశెట్టి గంగాధర్, వడ్డే రాంరెడ్డి, వెలమ నవీన్ రెడ్డి, పుల్లూరు దేవయ్య, వెంకటేష్, స్వామి, మహిళా మండలి నాయకురాలు పుల్లూరి ఉమారాణి, మేదరి లక్ష్మీ ్ర, రాజన్న, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# మేతకు వెళ్లిన 8 గొర్లు మేకలు మృతి

*ఇనుగుర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త*

తుఫాన్ ప్రభావంతో గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది మండల కేంద్రంలోని గొర్ల కాపరులు గోర్లు మేకలను



అడవికి మేతకు వెళ్లడంతో బుధవారం మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షం ఈదురు గాలులతో భారీ వర్షం కురవడంతో వర్షం నీరు మరియు చల్లటి గాలులకు తట్టుకోలేక మండల కేంద్రానికి చెందిన పూజారి అశోక్ 2, గాడుదుల యాకన్న 2, కసరబోయిన వెంకన్న 3, కాడపోయిన వెంకన్న 1, గొర్రెలు మేకలు మృతి చెందాగా మరికొన్ని విషమంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వమే మమ్ములను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నాను

# బీడీ కార్మికులకు పెన్షన్ పెంపు ప్రతిపాదనను అమలు చేయాలి

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*

బీడీ కార్మికులకు కనీస పెన్షన్ వెయ్యి నుండి రూ.5వేలకు పెంచాలన్న ప్రతిపాదనపై ఈపీఎఫ్ఓ ట్రస్ట్ బోర్డు తాజా సమావేశంలో చర్చించకపోవడంపై తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి గోవర్ధన్ సుతారి రాములు కార్మికుల చేత ఆందోళనకు దిగుతామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. ప్రభాకర్ భవన్ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు 6.5 కోట్ల మంది ఎఫ్ సభ్యులకు వెంటనే కేంద్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రి మన్సుక్ మాడవియ స్పందించి కేంద్ర మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలపాలని, లేకుంటే డిసెంబర్ రెండో వారంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం కార్మికుల చేత చేపడతామని హెచ్చరించారు. ఈ బీడీ పరిశ్రమలోని లక్షలాది మంది బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశం సుదీర్ఘంగా చర్చించుటకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బాలరాజు విలాస్ హాజరై దశ దిశ నిర్దేశించామని, ఈ బీడీ పరిశ్రమలోని లక్షలాదిమంది బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. ఈ సమస్యలపై దేశవ్యాప్తంగా బీడీ పరిశ్రమ నెలకొన్న పట్నాలు రాష్ట్రాల నుండి యూనియన్ ప్రతినిధులు తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. ఆలిండియా బీడీ సిగార్ అండ్ టొబాకో వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశం నవంబర్ 29, 30 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో చేపట్టడం జరుగుతుందని, ఈ 29న జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎండి మోలానా, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కుల శాంత, కెవి అనసూర్య, పూల గోదావరి, సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, ఎస్ భానుచందర్, ఎండి ముక్రం, కడారి రాములు, హజ్జ వేణు, హేన్నం రాధ్యా ఆది రంగారెడ్డి, అన్నం రాదా, సుంకలపల్లి శాంతవ్వ, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో పియం శ్రీ జిల్లా పరిషత్ విద్యార్థుల ప్రతిభ

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*

ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో కోరుట్ల పియం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. కోరుట్ల లోని పదవ తరగతి విద్యార్థులు ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సులలో 11 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగంగా డాటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆర్కిటెక్చర్, డిజైనింగ్ వంటి ఇంజనీరింగ్ కోర్సులలో 8 వారాల పాటు ఆన్ లైన్లో శిక్షణను తీసుకున్నారు.




## మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన జనరల్ బాడీ, రిఫరీ అభివృద్ధి, మోడ్రన్ కబడ్డీపై క్రీడాకారులకు అవగాహన సదస్సుల గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా పసుల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా పక్కల రాజబాబులకు నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు మాట్లాడుతూ..జిల్లా ఉత్తమ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నుండి జంగిడి వినీత్, లావుడియా సారయ్య, బొక్క శ్రీధర్, గంగారాం శ్రీనివాస్ నాయక్, బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్థగత ఎన్నికల్లో గెలుపే దిశగా ముందుండాలి

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్**

**-యూత్ కాంగ్రెస్ ములుగుపల్లి గ్రామ కమిటీ ఎన్నిక**

**-ములుగుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా కంపే రాజు**

మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షునిగా కంపే రాజు, ఉపాధ్యక్షుడిగా అల్లి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా బౌతూ శశి కుమార్, కార్యదర్శిగా మండపు ప్రభాకర్, కోశాధికారిగాడలేళ్ల జక్కయ్య, అధికార ప్రతినిధిగా జంజర్ల పూల శేఖర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా పోలం రాజశేఖర్‌లను ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుట్టపాక రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వీరస్వామి, సీనియర్ నాయకులు, ఉప్పుల వెంకటయ్య, గట్టు సమ్మయ్య, శ్రీపతి శంకర్, ఉమల్ల సంతోష్, లక్షీ ్మ మల్లు, లేల రవి, పెద్దల స్వామి, పిట్టల స్వామి, వేముల లింగయ్య, శ్రీపతి శంకర్, ముత్యాల శంకర్, దూలం శంకర్, ముక్కెర రమేష్, మరియు,యువజన కాంగ్రెస్ నాయకులు, గాదె రవీందర్ మాడం ప్రసాద్, కొండ గొర్ల, అశోక్, మారుపాక రాజేంద్రప్రసాద్, చిర్ర ప్రశాంత్, చిర్రా శ్రీధర్, బొడ్డు సిద్దార్థ, తై నేని శ్రీనివాస్, కుర్ర కిట్టు, వేముల మధుకర్, మారగోని మహేష్, చిర్ర వంశీ, చిర్రా భాస్కర్, గట్టు లక్ష ్మణ్, జాడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## సిసిఐకి పత్తి అమ్మి రైతులు మద్దతు ధర పొందాలి

**-కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య**

**-మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటి కాటారం పరిధిలో ఉన్న రుద్ర జిన్నింగ్ మిల్లు గ్రామం దేవరంపెల్లి నందు బుధవారం పత్తి కొనుగోలు సెంటర్ ను కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ..రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని రైతులకు తెలిపారు. క్యాక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు మహేష్ తిరుపతి రావు, పిల్లమరి రమేష్, తోట రామకృష్ణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి , ఎండి ఇర్షాద్, భూపేల్లి రాజు, డిఎంఒ పి.ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి ఎండి. లా షరీఫ్, ఏలన్ గోవన్, మిల్లు యజమానులు, రైతులు,మార్కెట్ కమిటి సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి జిఎంపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఐ ఎన్ టీ యూ సి

భూపాలపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :




సింగరేణి జిఎంపై బార్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భూపాలపల్లి ఐఎన్టీయూసీ నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు.. సింగరేణి కార్మికుల వెల్ఫేర్ ఫండ్ నుండి కట్టిన భవనాలను కార్మికుల అవసరాలకు మాత్రమే వాడుకోవాలని ఇతరులకు ఎట్టి పరిస్థితిలో ఇవ్వకూడదని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామని కార్మికుల మనోభావాలు దెబ్బతినేలా ప్రకటనలు ఎవరు చేసిన ఐ ఎన్ టి యూ సి కార్మికుల పక్షాన నిలబడి వారి సంక్షేమానికి కృషి చేస్తుందని తెలియజేశారు.. పది సంవత్సరాల తర్వాత కార్మికుల అవసరాలకు అందుబాటులోకి వచ్చిన కమ్యూనిటీ హాల్ను కోర్టు కోసం ఇవ్వాలని బార్ అసోసియేషన్ నాయకులు స్థానిక జనరల్ మేనేజర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వంపై ప్రభుత్వ శాఖలపై న్యాయస్థానాల పైన గౌరవం లేదని వారిని కించపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగరేణి అధికారులు ఉంటున్న నివాసాలను ఖాళీ చేయించి ఆ బంగ్లాలను జడ్జిలకు ఇవ్వడం గౌరవించడం కాదా అని,, కార్మికులను మరియు యాజమాన్యానికి కించపరచడం హేయమైన చర్యగా మేము భావిస్తూ ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఐఎన్టీయూసీగా డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగా బుచ్చయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, వేణుగోపాల్,మద్దినేని శేషారత్నం, బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, భారత శ్రీనివాస్, శెట్టి శ్రావణ్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓ నిశాంత్ ను సన్మానించిన ప్రజా సంఘాల నాయకులు..

మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మహాముత్తారం మండల నూతన ఎంపీడీఓగా నిశాంత్ నియమితులైన సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల గౌరవ అధ్యక్షులు లింగమల్ల సడవలి రావ్, మండల అధ్యక్షులు రామగిరి రాజు, ముఖ్య సలహాదారులు గంధం రాజు, ప్రధాన కార్యదర్శి లింగమల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి పులియాల సురేష్, కార్యవర్గ సభ్యులు రాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.

## జిల్లాలో నేడు విద్యాసంస్థలకు సెలవు

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మొంథా తుఫాను ప్రభావం దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు 30వ తేదీ గురువారం సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులు, చిన్నారుల భద్రతా చర్యలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ సమాచారాన్ని తక్షణమే తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తుఫాను పరిస్థితులపై జిల్లా నియంత్రణ కేంద్రం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అత్యవసర సందర్భాల్లో వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కేయూ పరిధిలో జరిగే వివిధ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :

భారీ వర్షాల కారణంగా ఈనెల 30వ తేదీ (గురువారం)న జరగవలసిన ఎల్.ఎల్.బి. (మూడు సంవత్సరాల) నాలుగో సెమిస్టర్, ఎల్.ఎల్.బి. (ఐదు సంవత్సరాల) ఎనిమిదో సెమిస్టర్, బి.టెక్. మొదటి సంవత్సరం (మొదటి సెమిస్టర్) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఈ పరీక్షలకు సంబంధించి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు.

**- కేయూలో జరిగే అథ్లెటిక్ పోటీలు వాయిదా..:**

భారీ వర్షాల కారణంగా కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 30,31 తేదీలలో యూనివర్సిటీ గ్రౌండ్స్ నందు జరుగవలసిన అంతర్ కళాశాలల మహిళలు, పురుషుల అథ్లెటిక్ పోటీలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను వర్షాలు తగ్గిన తర్వాత నిర్వహిస్తామని తెలిపారు.

## కేయూ ఇంటర్ యూనివర్సిటీ మహిళ కబడ్డీ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :

తమిళనాడు, సేలంలోని వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్‌లో బుధవారం నుంచి నవంబర్ 2వ తేదీల మధ్య జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (విమెన్) టోర్నమెంట్‌కు కాకతీయ విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు, విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో పి.శారద, వైష్ణవి, డి.సునీత, యు.సంజన, బి.భార్గవి, ఎస్. అక్షర, పి.శిరీష, జే.జ్యోతి, జి.కావ్యశ్రీ, బి.దివ్య, వై. అనిత, జి.హారిక, దమ్మపేట, ఎస్.అఖిల ఉన్నట్లు ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.

# రసాయనిక పురుగు మందుల వాడకం తగ్గించండి

**-సేంద్రీయ ఎరువులతో నాణ్యమైన దిగుబడులు**

**-అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి అధిక డిమాండ్**

**-రైతు అవగాహన సదస్సులో శాస్త్రవేత్త ఉదయ్ కృష్ణ**

దుగ్గొండి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

పంటలపై రసాయనిక పురుగు మందులను తగ్గించి నాణ్యమైన పంట దిగుబడులను సాధించాలని ప్రముఖ శాస్త్రవేత్త ఎస్. ఉదయ్ కృష్ణ అన్నారు. దుగ్గొండి మండలం స్వామిరావుపల్లె గ్రామంలో ఏఎస్కే అగ్రోస్ కంపెనీ ఆధ్వర్యంలో మిరపలో సమగ్ర సస్యరక్షణపై రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐపీఎం (ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్) యాజమాన్య పద్ధతులు, నాణ్యమైన అధిక దిగుబడులు, అధిక లాభాలు సాధన పద్ధతులను శాస్త్రవేత్త ఉదయకిరణ్ వివరించారు. మిరప పంటల సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే తక్కువ పెట్టుబడి,




అధిక లాభాలు సాధించ వచ్చన్నారు. ఐపీఎం సాగు విధానంతో పంట స్థిరమైన నిర్వహణ దిశలో సాగుతుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్ల కుండా కాలుష్యాన్ని నియంత్రించ వచ్చన్నారు. భూసారం దెబ్బ తినకుండా ఉంటుందన్నారు. భూసారం మెరుగుపర్చడానికి సేంద్రియ ఎరువులు ఉపయోగించాలన్నారు. తెగుళ్ల నివారణకు ట్రైకోకర్మా, సూడో మోనాస్ వంటి జీవ క్రిమి సంహారాలు, ఎఫ్ వైఎం, నీమ్ పిండి తో కలిపి వాడాలన్నారు. లద్దె పురుగు నియంత్రణకు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. తెల్ల దోమ,పేనుబంక, తామర పురుగు నివారణకు పసుపు, నీలం రంగు జిగురు అట్టలను పొలంలో అమర్చాలన్నారు. వైరస్ సోకిన మొక్కలను పీకి పొలానికి దూరంగా పడేయలన్నారు. మొదటగా ఎండు తెగుళ్ళ సోకిన మొక్కలకు నీరు పారుదల నిలిపివేసి పంటకు విస్తరించకుండా కాపాడుకోవాలన్నారు. ఈ రకమైన తెగుళ్ల నివారణ కు సహజ పద్ధతులే పంటకు మేలు చేకూరుతుందని అన్నారు. దీర్ఘకాలిక తెగులు నివారణకు ఐపీఎం విధానం ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. తెగుళ్ల, ఇతర కీటకాల నుంచి పంటను కాపాడుకొనేందుకు రసాయనిక పురుగు మందులు చివరి ప్రయత్నంగా మాత్రమే సరైన మోతాదులో ఉపయోగించాలని సూచించారు. అధిక రసాయనిక పురుగు మందులు వాడిన మిర్చి దిగుబడులకు విదేశాల్లో సరైన ధర రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ఐపీఎం విధానంతో సాగు చేసిన మిర్చికి మాత్రమే అంతర్జాతీయ మార్కెట్లో అధిక ధర పలుకుతుందని రైతులు గుర్తించాలన్నారు. పంట నాటిన నాటి నుంచి దిగుబడులు చేతికందే వరకు సరైన మెలుకువలు, యాజమాన్య పద్ధతులు పాటిస్తూ నాణ్యమైన దిగుబడులు సాంధించి అధిక లాభాలు పొందాలని రైతులకు సలహా, సూచనలు చేశారు. ఏఎస్కే అగ్రోస్ ఆధ్వర్యంలో రైతుల్లో ఐపీఎం సాగు విధానంపై అవగాహన పెంపొందించడానికి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏ. నరేందర్, ఏఎస్కే అగ్రోస్ ప్రతినిధి శాతరాసి రాజు, జంగం రమేష్, వెండర్ శ్రావణ్ కుమార్, సేల్స్ మాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని వరంగల్ జిల్లా వైద్యాధికారి డా.సాంబశివరావు అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందేవిధంగా చేయాలన్నారు. గర్భిణీస్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం అందిస్తుందన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వెంకటాపురం ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు జ్యోతి, ఎల్టీ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ చాణిక్యలు పాల్గొన్నారు.

## నాలుగు పతకాలు సాధించిన కేజీబీవీ దుగ్గొండి విద్యార్థినీలు

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర స్థాయి కళాశాలల సమాఖ్య రెజ్లింగ్ పోటీలో దుగ్గొండి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి నాలుగు పతకాలు కైవసం చేసుకున్నట్లు ప్రత్యేక అధికారిణి పి.మంజుల తెలిపారు . హైదరాబాదులో ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన ఈ పోటీలో 68 కిలోల విభాగంలో ఇ. నిరీక్ష విశేషంగా రాణించి పసిడి పతకం కైవసం చేసుకుంది. అంతేగాకుండా వచ్చే నెలలో హర్యానా రాష్ట్రంలోని పానిపత్ లో జరగనున్న అఖిలభారత పాఠశాలల సమాఖ్య (ఎస్జీఎఫ్) అండర్19 పోటీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీలో 72 కేజీల విభాగంలో డి. సమీరా రజత పతకం సాధించగా , 50 కేజీలో కందికొండ మీనాక్షి 68 కిలోలో ఎస్ .సిరి కాంస్య పతకాలు సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడమే కాకుండా రాష్ట్రస్థాయిలో నాలుగు పతకాలు సాధించిన క్రీడాకారునణీలను వారికి శిక్షణనిచ్చిన రెజ్లింగ్ కోచ్ కందికొండ రాజు, కేజీబీవీ పిఈటి ఎస్. లావణ్యనికేజీబీవీ ఉపాధ్యాయులు వి.రమ ,కె.సుభాషిని ,బి..అనూష, డి. పుష్పలీల ,డి. సరస్వతి, సీహెచ్. స్రవంతి , జి. సంధ్య,ఆర్. స్రవంతి, కె.రమ్యశ్రీ, స్పందన, శ్రావణిలు అభినందించారు.

# ప్రాచీన దేవాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

కాకతీయుల కట్టించిన రామప్ప దేవాలయం ప్రజలకు విద్యార్థులకు ఎంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని డిప్యూటీ డైరెక్టర్ (జనరల్ సర్వే ఆఫ్ ఇండియా) డాక్టర్ ఎల్ పి సింగ్ అన్నారు బుధవారం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని దర్శించుకుని శ్రీ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసి దేవాలయ విశిష్టతను గైడ్ తాడబోయిన వెంకటేష్ ద్వారా తెలుసుకున్నారు రామప్ప



దేవాలయంలోని శిల్పాలు మహాభారతం రామాయణం ఇతిహాస గాథలకు నిలయమని ఎల్ పి సింగ్ పేర్కొన్నారు ఇటువంటి ప్రాచీన దేవాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు డాక్టర్ ఎల్ పి సింగ్ తో పాటు డాక్టర్ మంజు డైరెక్టర్ గోపాల్ రెడ్డి టూరిస్ట్ పోలీసులు అరుణ్ కుమార్ శ్రీనివాసులు దర్శించుకున్న వారిలో ఉన్నారు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భారీ వర్షాల నేపథ్యంలో జనగామ జిల్లాలో చేపట్టాల్సిన చర్యల గురించి అదనపుకలెక్టర్లు, డీసీపీ, ఆర్డీవోలు, ఏసీపీలు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్షాల నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలవల్ల ఎక్కడ కూడా ప్రాణ, ఆస్తి నష్టం కలగొద్దన్నారు.లో లెవల్ కాజ్‌వేల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాటి మీదుగా ఎవరు దాటకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు వాటర్ లెవల్ మానటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు.చేపలవేటకు కూడా ఎవరు వెళ్ళకూడదన్నారు.మున్సి పాలిటీలలో కూడా లో లెవల్ కాలనీలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ పనులు జరుగుతు ఉండాలని, లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి వర్షపు నీరు చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థ భవనాల్లో ప్రజలు ఉండకుండా చూడాలని, ఆ చుట్టూ పక్కల కుడా



ఎవరు వెళ్లకుండా అవగాహన పరచాలని, దగ్గరలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియ జేయాలన్నారు.వైద్యపరంగా కుడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు మెడికల్ అధికారులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. వచ్చే రెండు రోజుల వరకు ఎవరికి సెలవులు లేవని, అందరూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.ఇరిగేషన్ కి సంబందించి చెరువులు నిండినట్లేయితే అవి తెగకుండా పర్యవేక్షణ చేయాలనీ, విద్యుత్‌కి సంబంధించి ఏదైనా కరెంట్ పోల్, ట్రాన్స్ఫార్మర్లు మరమ్మత్తు వస్తే శాఖకి సంబంధించిన వారే అట్టి మరమ్మత్తు లు చేపట్టాలన్నారు.తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేస్తూ ఉండాలన్నారు.వర్షాల నేపథ్యంలో వరికోతలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని, ఆల్రెడీ ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.అన్నిశాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలనీ, క్షేత్రస్థాయిలో ప్రతి శాఖ అధికారి అందుబాటులో ఉంటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వర్షం ఎక్కువ అయితే అవసరమైన చోట ఆ ప్రాంత పాఠశాలకు మాత్రమే సెలవు ఇవ్వాలని, స్కూల్‌కి వచ్చిన విద్యార్థులు జాగ్రత్తగా ఇంటికి వెళ్లేలా చూడాలన్నారు.జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.భారీవర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలన్నారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సూచించారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు

వరంగల్ సిటీ అక్టోబర్ 29 ప్రభాతవార్త




| S.No | District | Mandal | Rainfall(mm) |
|---|---|---|---|
| 1 | Warangal | Khila_Warangal | 336.8 |
| 2 | Warangal | Sangem | 309.9 |
| 3 | Warangal | Wardhannapet | 302.8 |
| 4 | Warangal | Nekkonda | 289.1 |
| 5 | Warangal | Parvathagiri | 286.8 |
| 6 | Warangal | Warangal | 252.7 |
| 7 | Warangal | Geesugonda | 250.2 |
| 8 | Warangal | Chennaraopeta | 237.3 |
| 9 | Warangal | Raiparthy | 228.5 |
| 10 | Warangal | Khanapur | 191.0 |
| 11 | Warangal | Narsampet | 134.0 |
| 12 | Warangal | Duggondi | [illegible] |
| 13 | Warangal | Nallabelly | [illegible] |
| | District Average | | 229.9 |
| | District Total | | 2988.8 |

గత ఇరువై నాలుగు గంటలు కురుస్తున్న మొంథా తూఫాన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, సంగెం, నెక్కొండ, పర్వతగిరి వరంగల్, గీసుగొండ మండలాల్లో 250మిల్లీ మీటర్లకు పైగా వర్షం నమోదు కాగా ఒక్క ఖిలా వరంగల్ మండలంలో 336.8 వర్షపాతం నమోదు అయ్యింది. అతి తక్కువ వర్షపాతం హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో 3.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా అతి ఎక్కువ వర్షపాతం ఖిలా వరంగల్ మండలంలో 336.8 వర్షపాతం నమోదు అయ్యింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు జనగాం జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించింది.

# బుల్డోజర్ పాలన కావాలా...? భవన నిర్మాణ పాలన కావాలా?

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భూక్య జంపన్న

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సాయినగర్ ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ములుగు నియోజకవర్గం,ములుగు జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు జంపన్న విస్తృతంగా పర్యటించారు.ఈ ప్రచార కార్యక్రమంలో భూక్య జంపన్న మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమైన్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలతో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని ఎలా అడుగుతుందని,ఓటు వేయండి అన్ని వచ్చిన ఆ పార్టీ వాళ్ళను నిలదియండని అన్నారు.భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాగంటి సునీతమ్మను ఏదేవా చేసి మాట్లాడడమేన మీ పాలన అన్ని అన్నారు.మాగంటి సునీత గోపినాథ్ ని అత్యధిక మెజారిటీతో గెల్పించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 22 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పింఛన్లు ఎందుకు పెంచలేదో, మహిళల తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదు,విద్యార్థినులకు స్కూటీలు ఎందుకు



ఇవ్వడం లేదని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీల గురుంచి వివరిస్తూ ఓటు అడగదానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదియండని ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.

**బుల్డోజర్ పాలన కావాలా...? భవననిర్మాణ పాలన కావాలా..?**

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకా పాలన నుండి ప్రజలకు విముక్తి కావాలంటే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గిలిపించాలని భూక్య జంపన్న జూబ్లీహిల్స్ బోరబండ నియోజకవర్గ ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో భూక్య జంపన్న తో పాటు బి ఆర్ ఎస్ తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లన్న,సీనియర్ నాయకులు దిడ్డి మోహన్ రావు,మేడారం మాజీ సర్పంచ్ చీడం బాబురావు, నార్లపూర్ మాజీ సర్పంచ్ సిద్దబోయిన శివరాజ్, ఆలం సమ్మారావు, బాధవత్ రాజ్ కుమార్, విక్రమ్ యాదవ్, బి ఆర్ ఎస్ స్థానిక సీనియర్ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

ములుగు వార్త

# నేడు విద్య సంస్థలకు సెలవు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

మొంథా తుఫాను కారణంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు నేడు గురువారం రోజున సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని పాఠశాలలకు, విద్యార్థులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి కూడా నేడు గురువారం సెలవని బుధవారం ప్రకటన విడుదల చేశారు.

# ఇన్ సర్వీస్,సీనియర్ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు చేయండి

## డిఎఈడబ్ల్యూఎ గ్రూపు ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలో భాగంగా సీనియర్ ఉపాధ్యా యలకు టాలెంట్ ఎలిజిబిలిటీ టెస్ట్ ను యన్ సి టి ఈ సంస్థ కచ్చితంగా రాయాలనే ఈ నిబంధనలను పూర్తిగా ఖండిస్తూ, వ్యతిరేకిస్తు న్నట్లు గా డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. విద్యా హక్కు చట్టం అమలుకు ముందు ఎన్సిటిఈ నిబంధనలు 2010 ఆగస్టు 23 కంటె ముందే నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలిని, ఈ విధంగా ఎన్సిటిఈ ఇచ్చిన షాక్కును సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ 2010 సంవత్సరం కన్నా ముందు డీఎస్సీ లో టాలెంట్ పరీక్షల్లో సెలెక్ట్ అయి నియామకం పొందిన తర్వాత తద్వారా ఇప్పుడు సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులను టెట్ ఉత్తీర్ణత ఖచ్చితంగా కావాలని నిర్ణయం సరియైన విషయం కాదని తెలిపారు . మేం నియామకం పొందినప్పుడు అప్పుడున్న ప్రభుత్వం నిర్బంధంగా రెండు సంవత్సరాలు అప్రెంటిస్ విధానం చేసాం. కానీ అట్టి అప్రెంటిస్ విధానం రద్దును ముందుండి సాధించాం.ప్రస్తుతం ఎటువంటి అప్రెంటి విధానం లేదు.ఏ ప్రభుత్వమైనా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు టెట్ అనే పదమున్నప్పుడు టెట్ క్వాలిఫై అయితేనే డిఎస్సి రాస్తారు కానీ మేము రాసిన 2000 డీఎస్సీలో టెట్ అనే పదం రాలేదు . ఇప్పుడు టెట్ రాయడం సబబు కాదు సమంజసం కాదు అని గడ్డం శ్రీనివాస్ అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పంచ కప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ నియామకాలు పొందిన ఉపాధ్యాయులకు మధ్యంతరంగా టెట్ ఉందని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విన్నవించగా వారు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం 2009కి సవరణలు చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని శాఖ మంత్రి చెప్పారని ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పంచ కప్పు శ్రీనివాస్ తెలిపారు... కావున దయచేసి ఎప్పటికైనా టెట్అంశం నుండి విడనాడాలని వారు వాపోయారు..ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తీగల రజిత,రవి,రమేష్,రఘు,వెంకటేశ్వర్లు, సిహెచ్ లక్ష్మయ్య,వెంకట నరేష్,పటా నాస్మా బేగం, రొయ్యూరి జమున,రంగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

## ఎ.స్పీడీ.సీ.ఎ.ల్ సీ.ఎం.డీ. కర్నాటి వరుణ్ రెడ్డి

గోవిందరావుపేట ప్రభాతవార్త



మేడారం జాతర కు నిరంతరం విద్యుత్ సరపరా అందజేయాలని ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. 2026 జనవరి నెల 28 నుండి 31 వరకు జరిగే మహా కుంభమేళాల తలపించే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందజేయాలని ఆదేశించారు . బుధవారం మేడారం విద్యుత్ పనులపై సమీక్షి ంచి, ములుగు జిల్లాలోని ములుగు డివిజన్, ఏటునాగారం డివిజన్, పరిధిలోని డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డిజైన్లు ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు , సబ్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించినారు. ఈ సమీక్షా సమావేశం లో సిఎండి మాట్లాడుతూ, కావలసిన సామాగ్రి, మ్యాన్ పవర్ అన్నిటిని సమకూర్చుకొని అందరు కూడా ఈ మహా జాతరను ఒక అదృష్టంగా భావించి, మెరుగైన , నాణ్యమైన సరఫరా అందించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదే విధంగా మేడారం మహా జాతర పనులను పసర సబ్ స్టేషన్ నుండి మొదలుకొని నార్లపూర్, కొత్తూరు, తాడ్వాయి, మేడారం న్యూ సబ్ స్టేషన్ మెయిన్ టెంపుల్ ఏరియా ఆర్టీసీ బస్టాండ్ ఏరియా చిలకలగుట్ట ఏరియా మరియు జంపన్న వాగు పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచనలు సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, డైరెక్టర్, వి మోహన్ రావు, డైరెక్టర్ (ప్రాడక్ట్), చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ రాజు చౌహాన్, ములుగు ఇంచార్జ్ ఎస్పి మల్హార్రు నాయక్, ఎం.ఆర్ టి.కన్స్ట్రక్షన్ , సివిల్.ఆపరేషన్ అధికారులు పాల్గొన్నారు .

# జాతీయ రహదారి పై విరిగి పడినచెట్టును తొలగించిన పోలీసులు

ప్రభాతవార్త ఏటూరు నాగారం అక్టోబర్ 29:

ఏటూరునాగారం చిన్నబోయినపల్లి మధ్య లో జాతీయ రహదారి పై చెట్టు విరిగిపడడం తో సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్సై రాజ్ కుమార్, నరేష్, సిబ్బంది తో సంఘటన స్థలానికి వెళ్లి చెట్టును తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేయడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# సంజోష్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తి దాయకం

## సినీ నటుడు సంజోష్ ను అభినందించిన ఎస్పీ శబరీష్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 29:



సంజోష్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్లో పది రోజులపాటుములుగు జిల్లాలోని ప్రజలకు సంజోష్ ఫౌండేషన్ శంకర నేత్రాలయ ఎం ఇ ఎస్ యు హైదరాబాద్ మరియు విజన్ ఇన్స్టిటెక్ ఫౌండేషన్ రాచపల్లి ఉపేంద్ర సహకారంతో ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించి విజయవంతం చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ హాజరై మాట్లాడుతూ తన స్వస్థల ప్రజల కోసం ఇంత విలువైన సేవా కార్యక్రమం చేపట్టడం నిజంగా అభినందనీయమని ప్రశంసిస్తూ,సినీనటుడు సంజోష్ ను అభినందించారు. ప్రస్తుతం కొంతమంది తమ ఊరును మరిచిపోతున్న వేళ సంజోష్ లాంటి యువత తమ ఊరి కోసం , ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం సంజోష్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా ప్రజలు విస్తృతంగా స్పందించి సుమారు 1000 మంది ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారని ,అందులో 168 మంది రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగాఎస్పీ శబరిష్ శంకర నేత్రాలయ వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరంఆశ వర్కర్లకు ..15,000 చెక్కును సంజోష్ మరియు రాచపల్లి ఉపేంద్ర చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సి.ఐ అనుముల శ్రీనివాస్, ఎస్.ఐ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

# మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రభాతవార్త ఏటూరునాగారం అక్టోబర్ 29:

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఏటూరునాగారం గ్రామీణ ప్రాంతాల ప్రజల అభివృద్ధి కోసం నూతన సీసీ రోడ్ల మంజూరుకు కృషి చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు మరియు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మంత్రివర్యులు ధనసరి అనసూయ( సీతక్క ) చిత్రపటాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షి రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏటూరు నాగారం మండలానికి 8 కోట్ల ఐదు లక్షల సి ఆర్ ఆర్ జనరల్ ఫండ్805 లక్షలు, 161 సిసి రోడ్ల కొరకు నిధులు మంజూరు చేశారని, దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు.రవాణా ద్వారా ఆర్థిక, వ్యాపార వాణిజ్య, సామాజిక సమైక్యత, రవాణా సౌకర్యం, ప్రజలకు ప్రయాణం సులభ తరం అవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్స్ సదుపాయం కల్పించిన మంత్రి



సీతక్క కు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్ లతో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుందనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సి ంగరావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మాజీ జడ్పీటీసీ !!జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు ఎండీ వలియాభిసలీం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షి త్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాధికా,మండల మహిళా అధ్యక్షురాలు అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# మ్నొథాతుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి**

**అకాల వర్షాలతో రైతన్నకు తీరని నష్టం**

**ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 29:

మ్నొథాతుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,అకాల వర్షాలతో రైతన్నకు తీరని నష్టం వాటిల్లుతుందని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. యూరియా కొరత, రైతుబంధు ఆలస్యం సర్కారు సాయం లేక అన్నదాత లుఅరి గోసలు పడుతుంటే అకాల వర్షాలు రైతులకు కన్నీళ్లు మిగిలిస్తున్నాయి అని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం ఒకవైపు బాధ పెడుతుంటే, ప్రభుత్వాల నుండి సకాలంలో అందాల్సిన సహాయం అందక అన్నదాతలు అరిగోస పడుతున్నారనీ అన్నారుమొంథా తుఫాను వలన పత్తి, వరి, మొక్కజొన్న, మిరప వంటి ప్రధాన పంటలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని. వర్షాల వలన కోతకు వచ్చిన ధాన్యం రంగు మారి పంట నేల వాలి మొలకెత్తి పరిస్థితి నెలకొంది అన్నారు.నిన్నమొన్నటి వరకు పెట్టుబడి కోసం అప్పులు చేసి, ఎరువులు, విత్తనాలు కొన్న రైతులు, పంట నష్టం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నారనీ,ప్రభుత్వాలు కూడా సకాలంలో రైతులకు అండగా నిలవలేకపోతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారుకీలక సమయంలో పొలాలకు అత్యవసరమైన యూరియా సరఫరాలో తీవ్ర జాప్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో ఎరువులు అందక దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది అని అయిన రైతులు శక్తికి మించి సాగుచేసిన పంట అకాల వర్షాల వల్ల చేతికి అందేల లేకుండా పోతుందనీ అన్నారు.



ప్రభుత్వం అందించే రైతుబంధు పథకం నిధులు సకాలంలో విడు దల కాకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారు లను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందనీ, ఇప్పటి కైనా ప్రభుత్వము వెంటనే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి, తక్షణమే పరిహ్నార ప్రకటించాలని మరియు గత పంట సీజన్ లో వడగళ్ల వాన పడి గోవిందరావుపేట ఏటూర్ నాగారం , తాడ్వాయి, మంగపేట మండలాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ప్రకటించి ఇప్పటివరకు ఇవ్వకపోవడం అనేది ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం వెంటనే చెల్లించాలనీ లక్ష్మణ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అత్యవసర పరిస్థితిలో సహాయ నెంబర్ను వాడాలి

**-ఎస్ ఐ వి గోవర్ధన్**

నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో అత్యవసర పరిస్థితులు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ 8712685233 అను నెంబర్ను సంప్రదించి తక్షణ సహాయం పొందాలని నల్లబెల్లి ఎస్ఐ వి గోవర్ధన్ మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాదు వాతావరణ శాఖ సమాచారం మేరకు వరంగల్ జిల్లాలోని అత్యధికంగా ఈదర గాలులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలియజేసినట్లు ఆయన పేరు కొన్నారు. దీంతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండి ఇంట్లోనే సురక్షి తంగా ఉండాలని ఆయన కోరారు. అత్యవసరం అయితేనే తప్ప బయటకి రాకూడదని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు తీగలు తాకడం భారీ వృక్షాల కింద నిలబడడం లాంటి ప్రయత్నాలు చేయకూడదన్నారు. రైతులు తమ పాడి పశువులను సురక్షి త ప్రాంతాలకు త ˊ ం ˊ లి ం చి రక్షి ంచాలన్నారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియదని



దీంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీసు రెవెన్యూ శాఖలకు సమాచారం అందించాలని ఆయన కోరారు. మీకు సహాయం అందించేందుకు ప్రభుత్వ హెల్ప్ లైన్ నెంబర్ 8712685233 అను నెంబర్కు కాల్ చేసి తక్షణ సాయం పొందాలని ఆయన మండల ప్రజలను కోరారు.. ప్రజల భద్రతే పోలీసు పోలీసుల బాధ్యతని ఆయన మండల ప్రజలకు తెలియజేశారు.

# మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

**పసర ఎస్. ఐ. అచ్చా కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త



మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్. ఐ. అచ్చు కమలాకర్ అన్నారు.ఇప్పటికే మండలంలో చెరువులు, కుంటలు నిండి ఉన్నాయని,చెరువులు మత్తడి పోస్తున్నాయి. వర్షాలకి వాగులు పొంగే పొర్లుతయని,మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని,రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలలో వర్షపు నీరు ఉండడం వలన, రాత్రి సమయంలో చూసుకొని వెళ్లాలని అన్నారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసేఅవకాశం ఉన్నందున,అత్యవసర పరిస్థితుల్లో వందకి డయల్ చేయాలని,మాత్రమే బయటకు రావాలని, కోరారు. అలాగే పసర పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670086, ఎస్.ఐ నెంబర్ 8712670085 ఫోన్ చేయాలని, ప్రజల రక్షణ మా బాధ్యతని ఎస్ఐ అన్నారు.

# అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పైలెట్ గ్రామానికి బ్రిడ్జి మంజూరు

**మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన కోరం మోహన్ రావు**

గోవిందరావుపేట ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, పైలెట్ గ్రామానికి బ్రిడ్జి మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్కకు కొరం మోహన్ రావు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి సీతక్క అభివృద్ధి లక్ష్యంగా, పనిచేస్తున్నారని, ఆ తరుణంలో రాఘవపట్నం గ్రామంలో అన్ని రోడ్లు సీసీ మంజూరు చేశారన్నారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన ముఖ్య పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల మా గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంచుకొని ఇందిరమ్మ ఇళ్ల శరవేగంగా పనులు జరుగుతున్నాయని, లబ్దిదారులకు ప్రభుత్వం వెంటనే విడతల వారిగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది. గ్రామంలో బ్రిడ్జి పునరుద్ధరణ కోసం సుమారుగా 7 కోట్లు టెండర్ ద్వారా మంజూరు చేశారని, మా గ్రామాన్ని ప్రతి పనిలో మంత్రి వర్యులు అండ దండలతో మా గ్రామం దిన దినంగా అభివృద్ధి ముందంజలో ఉందని ఆయన అన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చల్ల రాజు కోరారు మెంత తుఫాను యొక్క ప్రభావం వల్ల రాష్ట్రస్థాయిలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని మన జిల్లాలో కూడా భారీ వర్షాలు పడుతున్నాయని దానివల్ల చెరువులు, కుంటలు, మత్తడిపడి పొంగిపొర్లుతున్నాయని ఎస్సై వివరించారు రహదారులు పాడై ప్రయాణాలు ఇబ్బందికరంగా ఉన్నాయని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లరాదని ఆయన కోరారు వర్షాల ప్రభావం వల్ల మండలంలోని రామప్ప సరస్సు మారేడుగొండ చెరువు రెండు ప్రధాన చెరువులు నిండుకున్నాయని ఇట్టి చెరువులోకి మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులను ఎస్ఐ కోరారు అదేవిధంగా గొర్ల కాపరులు పశువుల కాపరులు తగిన జాగ్రత్తలతో పనులలోకి వెళ్లాలని సూచించారు శిధిలావస్థలో ఉన్న పాత ఇళ్లలో ఉండరాదని కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని ఎస్సై తెలిపారు అత్యవసర పరిస్థితులు ఎదురైతే తమకు సమాచారం అందించి సహాయం తీసుకోవాలని ప్రజలను కోరారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచన

.. రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 29



మొంథ తుఫాన్ ప్రభావంతో జనగామ, మప ాబూబాబాద్, వరంగల్ జిల్లాలలో భారీ వర్షాలు క ఎరుస్తున్న నే ప ధ్యం లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ ద్వారా మాట్లాడి, అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రధాన కార్యస్థానాల్లోనే అందుబాటులో ఉండాలని సూచించారు. ఇటీవల ప్రారంభమైన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, రైతులు మరియు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తుండటంతో ప్రజల భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తక్కువ ప్రాంతాలు, చెరువులు, వాగులు, డ్రెయిన్లు నిండిపోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవి. కాబట్టి అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల జాగ్రత్తగా ఉండాలి. పిల్లలను నీటి ప్రదేశాలకు వెళ్లనీయకూడదు, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలను హెచ్చరించారు. అలాగే రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, గ్రామపంచాయితీ మరియు ఇరిగేషన్ విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, వర్షాల ప్రభావంతో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిపోతే వెంటనే స్పందించి పరిష్కరించాలి అని సూచించారు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. నేను స్వయంగా పరిస్థితిని సమీక్షి స్తున్నాను. ఎక్కడైనా అత్యవసర సహాయం అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు లేదా అధికారులను తక్షణమే సంప్రదించండి, అని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం మీద, వర్షాల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అధికారులు పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని మరియు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టంగా సూచించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జంగా. రాఘవరెడ్డి

,అక్టోబర్ 29 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళలో కాంగ్రెస్ ప్రచారం కొత్త ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలని కోరుతూ బూత్203 నుండి 209 వరకు జవహర్ నగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్, జంగా. రాఘవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, స్థానిక ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచారు. సాధారణ రాజకీయ పద్ధతులకన్నా భిన్నంగా జవహార్ నగర్లో ప్రజలతో కలిసిపోతూ, వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించిన జంగా. రాఘవరెడ్డి అక్కడి ప్రజల మనసులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ చైర్మన్, జంగా. రాఘవరెడ్డి మాట్లాడుతూ. మన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ ఒక్క మాట చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షం. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్ట్రంలో దూసుకు పోతున్నారు. నవీన్ యాదవ్, కూడా ప్రజల హృదయాలను గెలుచుకున్న మనిషి. ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్కి గెలుపు. ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతి ఓటును కాంగ్రెస్ కు వేయాలంటూ మనందరం కలిసికట్టుగా కష్టపడదాం. అని జంగా రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రచారంలో జవహార్ నగర్ ప్రాంత మహిళలు, ముస్లింసోదరులు, యువత పెద్ద సంఖ్యలోపాల్గొని జంగా. రాఘవరెడ్డి కి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజలు కూడా ఈసారి



నవీన్ యాదవ్ నే గెలిపిస్తాం, కాంగ్రెస్ జెండా ఎగిరిస్తాం, అంటూ నినాదాలు చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జంగా. రాఘవరెడ్డి ఇలా ప్రజల్లోకి వచ్చి ప్రచారం చేయడం మాకు కొత్త ఉత్సాహం ఇస్తుందని భావం వ్యక్తం చేశారు. ఈ సారి జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం. అని విశ్వాసం వ్యక్తం చేశారు. జవహార్ నగర్ వీధుల్లో అమ్మ చేయి గుర్తుమన గుండె గుర్తు, నవీన్ యాదవ్ గెలుపే మన గెలుపు అంటూ నినాదాలు మార్మోగాయి. కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# త్రై సిటీ ప్రజలకు ట్రాఫిక్ పోలీస్ సీఐ సీతా రెడ్డి విజ్ఞప్తి

అక్టోబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. తను ప్రత్యక్షంగా హన్మకొండ ట్రాఫిక్ లో డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీ చేస్తున్న సమయం లో గమనించింది ఏమంటే చాలా మంది భర్తలు మద్యం సేవించి వారి భార్య, పిల్లలు ను ఎక్కించుకొని (టోటల్ ఫ్యామిలీ ప్యాక్) తో వాహనం నడుపుతూ పట్టుబడుతున్నారు .ఇదంతా మీ పిల్లలు గమనిస్తారు, కనుక మీరు మీ పిల్లలని సన్మార్గం లో నడిపించాలంటే ముందు మీరు పాటించాలి. లేదంటే మీ పిల్లలు దారి తప్పడానికి మొదటి కారకులు మీరే. చాలా సందర్భాలలో కుటుంబాన్ని నడిపించే వ్యక్తి ప్రమాదానికి గురై, మంచానికి పరిమితమైనా, లేదా మరణించినా ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా కొన్ని తరాలు వెనుకకు పోతుంది. ఎందుకంటే ఈ రోజుల్లో తల్లి, తండ్రి ఇద్దరూ ఉంటేనే పిల్లల్ని పెంచడం కష్టం గా ఉంది. ఒకవేళ ప్రమాదం లో తండ్రిని కోల్పోతే ఆ కుటుంబం పడే బాధలు చెప్పలేనివి. కావున మద్యం సేవించి వాహనాలు నడిపి మీరు ప్రమాదానికి గురికావొద్దు, ఇతరులకు ప్రమాదాన్ని కలుగచేయవద్దు అని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులందరికీ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఒక మనవి - ఒక ప్రమాదం మనందరికీ పాఠం కావాలి. ఒక్క నిరక్ష్యం.. వందల కుటుంబాల జీవనాన్ని ఛిద్రం చేస్తుంది. అని అన్నారు. ఒకరు తాగి రోడ్డు మీదకు రావడం వల్ల జరిగిన ప్రమాదంలో 20 ప్రాణాలు మాయమయ్యాయి. ఆ 20 మంది వెనుక 20 కుటుంబాలు కన్నీరు మునిగిపోయాయి - ప్రతి ఇంట్లో ఆవేదన మాత్రమే మిగిలింది. మరణించిన శంకర్ కుటుంబం కూడా రోడ్డున పడిపోయింది !! ఒక్క తప్పు అడుగు జీవితం మొత్తాన్ని మార్చేసింది. బస్ డ్రైవర్, క్లీనర్, యజమాని - జైలు పాలు అయ్యారు. ట్రావెల్స్ యాజమాన్యం కార్యాలయాలు మూసివేయబడ్డాయి; వందల ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. మొత్తం 250 కుటుంబాలు ఈ ఒక్క ప్రమాదం వల్ల ఆర్థిక, మానసికంగా కూలిపోయాయి. వ్యాపారాలు మూతపడ్డాయి, కుటుంబాలు అప్పుల్లో మునిగిపోయాయి - నెలాఖరులో ఇఎంఐలు, అద్దెలు చెల్లించలేని పరిస్థితి. ఒకరి నిరక్ష్యం వందల మంది జీవనాన్ని నాశనం చేస్తుందని ఈ సంఘటన మనకు చెబుతోంది. తల్లిదండ్రులారా, మన పిల్లలు రాత్రి 10 దాటిన తర్వాత ఎక్కడ ఉన్నారో గమనించండి. అని విజ్ఞప్తి చేశారు. నా పిల్లాడు అలాంటివాడు కాదు, అనే నమ్మకాన్ని మించి, "నా పిల్లాడికి జాగ్రత్తగా ఉండమని నేర్పాలి" ఏ కుటుంబం ఐనా రోగం వచ్చి వ్యక్తి మరణిస్తే మానసికంగా సంసిద్ధులు అవుతారు. కానీ ఆక్సిడెంట్ కి ఎవరూ మానసికంగా సిద్ధంగా ఉండలేరు. సేఫ్టీ ఈస్ ఎవరీ వన్ రెస్పాన్సిబిలిటీ అని వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రజలకు, వాహనదారులకు హనుమకొండ ట్రాఫిక్ సిఐ సితారెడ్డి విజ్ఞప్తి చేశారు.



## హన్మకొండ వార్త

# తానెక్కడున్న ధ్యాసంతా పశ్చిమ ప్రజల వైపేఎమ్మెల్యే నాయిని

అక్టోబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో ఉన్న ఆయఫోన్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అధికారులకు, ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూడాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తెలంగాణ పలు జిల్లాలను ప్రభావితం చేస్తున్న క్రమంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, గాలులు మరియు వాతావరణ మార్పులు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండటం అత్యంత అవసరం. అత్యవసరమైన పనులు తప్ప బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షి తంగా ఉండాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి, అవసరమైన చోట సహాయక చర్యలు తీసుకునేలా తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు. చలికాలం ప్రారంభమవుతున్న ఈ సమయంలో వాతావరణంలో మార్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి నిల్వల దగ్గర, విద్యుత్ తీగల దగ్గర, పాత చెట్ల సమీపంలో వెళ్లకూడదు. అవసరమైతే స్థానిక అధికారులను సంప్రదించాలి అని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అత్యవసర ప్రాంతాలలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

## మడికొండ పోలీస్ స్టేషన్ పోలీస్ వారి విజ్ఞప్తి

అక్టోబర్ 29 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)



మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి. ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయిచెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి. మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి. రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి. మీరు క్షేమంగా ఉండాలి పోలీస్ ఉన్నది మీ కోసమే. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి. మీ రక్షణ మా బాధ్యత. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయండి.

# కాజీపేట పోలీస్ స్టేషన్ పోలీస్ వారి విజ్ఞప్తి

అక్టోబర్ 29 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి. ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయిచెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి. మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకండి. రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి. మీరు క్షేమంగా ఉండాలి పోలీస్ ఉన్నది మీ కోసమే. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి. మీ రక్షణ మా బాధ్యత. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయండి.

# సైకిల్ రైడర్స్‌తో వరంగల్ పోలీస్ కమిషనర్

**అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా సైకిల్ ర్యాలీ**

**ర్యాలీలో పాల్గొన్న వరంగల్ సిపి, యువత విద్యార్థులు**



వరంగల్ క్రైం అక్టోబర్ 29 ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, నగర యువత, విద్యార్థులు, పాల్గోన్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా ఆరోగ్యంగా వుండటం, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని అన్నారు. ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవచ్చని, సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు డిసిపి లు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జె పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అత్యవసర పరిస్థితుల్లో బయటికి రావాలి

**ఖిలా వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్**

వరంగల్ సిటి అక్టోబర్29 ప్రభాతవార్త



బుధవారం తెల్లవారుజామున నుండి కురుస్తున్న కుండపోత వర్షంలో లోతట్టు ప్రాంతాలను ఖిలా వరంగల్ తహాసిల్దార్ ఇక్బాల్ పర్యటించారు. వరద ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమస్యలను స్వయంగా పరిశీలించి,ప్రజలతో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడే బయటకు రావాలని సూచించారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు అండగా ఉన్నారని తెలిపారు.వాగులు, చెరువులు,లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు అందించారు.ఈ పర్యటనలో ఆర్ఐ కీర్తన్, జూనియర్ అసిస్టెంట్లు వంశీ,శివ,జిపిఓ సుభాష్ పాల్గొని ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.

# దంచికొట్టిన భారీ వర్షం

**-మహబూబాబాద్,డోర్నకల్‌లో ఆగిన పలు రైళ్లు**

**-తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు**

**-ప్రయాణికులతో మాట్లాడి ధైర్యం చెప్పిన కలెక్టర్,ఎస్పి**

**-ప్రయాణికులకు తినుబండారాలు అందజేసిన పోలీస్ యంత్రాంగం**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:





మేఘానికి చిల్లు పడిందా.. వరుణుడికి కోపం వచ్చిందా.. అన్నట్లుగా బుధవారం తెల్లవారుజాము నుండే కురిసిన భారీ వర్షంతో ప్రజలు అతలాకుతలం అయ్యారు. మొంథా తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్ జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి డోర్నకల్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్, మహబూబాబాద్‌లో కృష్ణాఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో పరిస్థితిని పరిశీలించి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రయాణికులతో మాట్లాడి భరోసా కల్పించారు. రంగంలోకి దిగిన జిల్లా ఎస్పి పోలీస్ శాఖను అప్రమత్తం చేసి ఎక్కడికక్కడ ప్రయాణికులకు సహాయ సహకారాలు అందేవిధంగా చర్యలు తీసుకున్నారు. కురవి మండలం స్టేషన్ గుండ్రాతిమడుగు వద్ద కోణార్క్ఎక్స్‌ప్రెస్ ఆగిపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు రూరల్ సిఐ సర్వయ్య అరిటిపండ్లు, వాటర్‌బాటిల్స్ అందజేశారు.



**-అపార నష్టం:**

మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షానికి జిల్లాలో పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పత్తపంట చేతికొచ్చే సమయంలో కురిసిన వర్షానికి పత్తి తడిసి ముద్దయింది. వరిపంట సాగుచేసే రైతులు పంట చేతికందే సమయంలో కురిసిన భారీ వర్షంతో ధాన్యం నేలరాలుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి.

## మెంతా.. తుఫాన్

**బీభత్సం పొంగిపొర్లుతున్న వాగులు వంకలు ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు**

**21సెంటీమీటర్లు నమోదైన వర్షపాతం**

భీమదేవరపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మెంతా తుఫాన్ ప్రభావం తో భారీ వర్షపాతం నమోదయింది. హుస్నాబాద్ జియోకువర్గ పరిధిలోని భీమదేవరపల్లి మండలంలో మాత్రమే అత్యధిక 21 వర్షపాతం రికార్డ్ స్థాయిలో నమోదయింది. ఎడతెరిపి వాన కురవడంతో చెరువులు నిండి పొంగి పొర్లుతూ వాగులు వంకలు వరద నీరుతో జలమయమై ప్రవహించడంతో గత 40 సంవత్సరాల తర్వాత మండల పరిధిలోని మల్లారం, కొత్తకొండ, గట్ల నర్సింగాపూర్, గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరి బీభత్సం సృష్టించిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం కారణంగా మేఘాలు కమ్ముకొని సాయంత్రం మూడు గంటలకే చీకటి ప్రదేశంగా మారిపోయింది. ప్రభుత్వ,ఆదర్శ పాఠశాల విద్యార్థులు భారీ వర్షం లోనే నడుచుకుంటూ ఇంటికి వెళ్లడం పలువురిని కలిసి వేసింది. పంటకు భారీ నష్టం:మండల పరిధిలో వరి ,మొక్కజొన్న ,పత్తి పంటలను రైతులు పండించడంతో తుఫాన్ బీభత్సానికి భారీ నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. నష్ట పరిహారంతో ఆదుకోవాలని రైతులను ఆదుకోవాలని ఆశ పడుతున్నారు. ఇళ్లలోకి నీరు చేరిక: మండల పరిధిలోని కొత్తకొండ, మల్లారం, గట్ల నర్సింగాపూర్, వివిధ గ్రామాలలో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.



## బీసీ ఉద్యమాన్ని రాజకీయాలకి వాడుకోవద్దు..!

**- బిసిజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు**

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :



బీసీ రిజర్వేషన్ల సాధనకోసం సమస్యలపరిష్కారం కోసం జరుగుతున్న పోరాటాన్ని రాజకీయ పార్టీలు వారి రాజకీయ అవసరాల కోసం వాడుకోవద్దని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకి 42శాతం రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని రాజకీయంచేసి లబ్ధిపొందాలని రాజకీయ పార్టీలు చూడటం అంటే బీసీలకు అన్యాయం చేయడంగానే భావించాలన్నారు. రిజర్వేషన్ల సాధన కోసం జరిగిన బంద్ తర్వాత జరుగుతున్న పరిణామాలు రిజర్వేషన్ల ఉద్యమాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకోవాలని చూడటం వలన గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి కాబట్టి రిజర్వేషన్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ పార్టీలు పట్టుదలకు పోకుండా రిజర్వేషన్ల సాధనకి పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టబద్ధంగా రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించు కోవాలని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్ల సాధనకి అన్ని పార్టీలు కలిసి రావాలని అభిప్రాయపడ్డారు. బీసీ ఉద్యమకారులు కూడా విమర్శలకే పరిమితం కాకుండా పార్టీల వలలో పడకుండా రిజర్వేషన్లు సాధించేవరకు నిజాయితీ నిబద్ధతతో ఉద్యమించాలని సూచించారు. బిసి రిజర్వేషన్ల అంశంలో జోక్యం చేసుకొని రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని బీసీ జాక్ ప్రధానమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిందని తెలియజేసినారు. పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్ట రూపంలో రిజర్వేషన్లు సాధించడానికి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ కూడా పార్లమెంటు వేదికగా పోరాడాలని అభిప్రాయం వ్యక్తంచేశారు.

## అసాధ్యాన్ని సాధ్యంచేసిన డాక్టర్ అభిలాష్..

### - ఆయుష్మాన్ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్ విజయవంతం

*జనగామ టౌన్, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లాకేంద్రంలోని ఆయుష్మాన్ హాస్పటల్‌లో అత్యాధునిక చికిత్సతో డాక్టర్ అభిలాష్ నేతృత్వంలో అసాధ్యాన్ని సాధ్యమయ్యేలా అరుదైన ఆపరేషన్‌ను విజయవంతం చేశారని ఆయుష్మాన్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జైన రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లాకేంద్రంలోని ఆయుష్మాన్ హాస్పటల్‌లో బుధవారం పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కరినె వీరమ్మ (85) ప్రమాదానికి గురై తొంటిఎముక విరిగిపోగా, ఆ ఎముక చిన్నచిన్న ముక్కలుగా విరిగినట్లు తెలిపారు. అలాగే వీరమ్మకు రక్తహీనత కూడా ఉందని, అలాంటి పరిస్థితుల్లో ఆయుష్మాన్ హాస్పటల్‌ను సంప్రదించగా ఆస్పత్రిలో అనుభవజ్ఞుడైన డాక్టర్ అభిలాష్ పరిశీలించి తొంటికి ఆపరేషన్ చేసేందుకు నిర్ణయించారన్నారు. ఐతే ఇలాంటి అరుదైన ఆపరేషన్ కేవలం కార్పోరేట్ హాస్పటల్‌లో చాలా ఖర్చుతో మాత్రమే చేస్తారని తెలియచేశారు. కాగా, ఈ ఆపరేషన్‌కు సంబంధించి బాధితురాలు వీరమ్మ కుటుంబ సభ్యులు యశోద, ఆపోలో ఆస్పత్రిలో విచారించగా సుమారు ఆరునుంచి ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని తెలియచేయగా తిరిగి ఆయుష్మాన్ ఆస్పత్రిని సంప్రదించారన్నారు. డాక్టర్ అభిలాష్ మానవతా దృక్పథంతో అంగీకరించి చికిత్స చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. చాలా తక్కువ ఖర్చుతో కష్టమైన ఆపరేషన్‌ను డాక్టర్ అభిలాష్ అతడి బృందం సహాయంతో విజయవంతం చేశారన్నారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు సంతోషంగా వారికి కృతజ్ఞతలు తెలియచేశారన్నారు. అదేవిధంగా ఆపరేషన్‌లో భాగంగా మత్తు ఇవ్వడానికి చాలా కష్టమైనా కూడా అప్తాల్మిక్ డాక్టర్ కిరణ్ సాహసించి ఆమెకు మత్తు అందించి ఆపరేషన్ చేసేందుకు సహకరించారని, అలాగే డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి అనుభవంతో ఆపరేషన్‌ను నాలుగున్నర గంటలపాటు శ్రమించి విజయవంతం చేయడం జనగామ చరిత్రలోనే ఇది ఒక విజయవంతమైన ఆపరేషన్ అని డాక్టర్ జైనరమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆస్పత్రి వైద్యులకు అభినందనలు తెలియచేశారు.



## అదుపుతప్పి డివైడర్ ఎక్కిన కారు

### - తప్పిన ప్రమాదం

*రఘునాథపల్లి, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :*

ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షానికి రఘునాథపల్లి మండలకేంద్రంలోని వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారితోపాటు సర్వీస్ రోడ్డుపై ఆర్వీఎస్ కాంప్లెక్స్ వద్ద వర్షపు నీరు భారీగా



నిలిచిపోయింది. దీంతో హైదరాబాద్ నుండి వరంగల్‌వైపు వేగంగా వెళ్తున్నకారు అదుపు తప్పి డివైడర్ పక్కన ఉన్న ఇనుప కంచెను ఢీకొట్టి డివైడర్‌పైకి ఎక్కిన సంఘటన రఘునాథపల్లి మండలకేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. కారు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంవల్ల పెను ప్రమాదం తప్పింది. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు. ఇంతకు ముందు కూడా పలుమార్లు భారీవర్షాలు కురిసినప్పుడు అటు జాతీయ రహదారిపై ఇటు సర్వీస్ రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు సంభవించినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ రహదారిపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- జాతీయ రహదారిని పరిశీలించిన కలెక్టర్..:**

రఘునాథపల్లిలో జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలువడం వల్ల వాహనదారులతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను




తెలుసుకున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజామహేంద్రనాయక్ బుధవారం సందర్శించి రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని పరిశీలించారు. వర్షపు నీటిని తొలగించి ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత గురించి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్‌కు వివరించి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్‌యూనియన్ నూతన కమిటీ

### - జిల్లా అధ్యక్షుడుగా జోగు ప్రకాష్

### - ప్రధాన కార్యదర్శిగా సుంచు విజేందర్

*జనగామ టౌన్, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :*

బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జనగామ జిల్లా నూతన కమిటీని 18మందితో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జోగు ప్రకాష్, జిల్లా ప్రధాన కారదర్శిగా సుంచు విజేందర్, కోశాధికారిగా మంద సంపత్, గౌరవ అధ్యక్షులుగా తాండ్ర ఆనందం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ టెస్టులపేరుతో సిఎస్సి సంస్థకు





463కోట్లు దోచి పెట్టారని, సిఎస్సి సంస్థ నిర్వహిస్తున్న టెస్టులవల్ల కార్మికులకు ఏ రకమైన ఉపయోగంలేదని టెస్టులు చేసి రోగాన్ని గుర్తించి వదిలేస్తే కార్మికుల ఆరోగ్యం బాగుపడదని వారు హితవుపలికారు. కావున సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుకోసం జిల్లాలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ నిధులను వెంటనే విడుదల చేసి రెన్యువల్ కానీ వేలాదిమంది బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని లేదంటే కార్మికుల సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. రాబోయే కాలంలో భవన, ఇతర రంగాల కార్మికుల ఎదుర్కొంటున్న అన్నిరకాల సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా అన్నబోయిన రాజు, కచ్చ గళ్ళ వెంకటేష్, గంపల మహేష్, సహాయ కార్యదర్శిలుగా గంగారబోయిన మల్లేష్, రాజ్ తుడుం మధు, ఎడ్ల బిక్షపతి, కమిటీ సభ్యులుగా మంద బాబు, జరిపోతుల యాకస్వామి, ఎర్ర సుధాకర్‌బాబు, మానేపల్లి బిక్షపతి, కిష్టయ్య ఎన్నికయ్యారు.

జనగామ వార్త

## బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్‌యూనియన్ నూతన కమిటీ

### - జిల్లా అధ్యక్షుడుగా జోగు ప్రకాష్

### - ప్రధాన కార్యదర్శిగా సుంచు విజేందర్

*జనగామ టౌన్, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :*

బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జనగామ జిల్లా నూతన కమిటీని 18మందితో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జోగు ప్రకాష్, జిల్లా ప్రధాన కారదర్శిగా సుంచు విజేందర్, కోశాధికారిగా మంద సంపత్, గౌరవ అధ్యక్షులుగా తాండ్ర ఆనందం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు అందుబాటులో



ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ టెస్టులపేరుతో సిఎస్సి సంస్థకు 463కోట్లు దోచి పెట్టారని, సిఎస్సి సంస్థ నిర్వహిస్తున్న టెస్టులవల్ల కార్మికులకు ఏ రకమైన ఉపయోగంలేదని టెస్టులు చేసి రోగాన్ని గుర్తించి వదిలేస్తే కార్మికుల ఆరోగ్యం బాగుపడదని వారు హితవుపలికారు. కావున సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుకోసం జిల్లాలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ నిధులను వెంటనే విడుదల చేసి రెన్యువల్ కానీ వేలాదిమంది బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని లేదంటే కార్మికుల సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. రాబోయే కాలంలో భవన, ఇతర రంగాల కార్మికుల ఎదుర్కొంటున్న అన్నిరకాల సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా అన్నబోయిన రాజు, కచ్చ గళ్ళ వెంకటేష్, గంపల మహేష్, సహాయ కార్యదర్శిలుగా గంగారబోయిన మల్లేష్, రాజ్ తుడుం మధు, ఎడ్ల బిక్షపతి, కమిటీ సభ్యులుగా మంద బాబు, జరిపోతుల యాకస్వామి, ఎర్ర సుధాకర్‌బాబు, మానేపల్లి బిక్షపతి, కిష్టయ్య ఎన్నికయ్యారు.

## విద్యార్థులను పరామర్శించిన మార్కెట్‌చైర్మన్

*బచ్చన్నపేట, అక్టోబరు 29 (ప్రభాతవార్త) :*

పొచ్చనపేట ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న హుటాహుటిన పొచ్చన్నపేట ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళి విద్యార్థులను పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకుని సరైన వైద్యం అందించాలని తెలిపారు.



# భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మొంథా తుఫాన్ తీవ్రతతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యుత్,త్రాగునీరు, అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లు,చెరువులు మరియు కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే శిథిలావస్థ ఇళ్ళు,భవనాలలో ఉన్నవారిని అప్రమత్తంగా



ఉంచేలా చర్యలు తీసుకోవాలి చూసించారు. అవసరం అయితే వారిని పునరావస్త కేంద్రాలు తరలించి అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు కూడా భారీ వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే పోలీసులకు, అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అధికార యంత్రంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేసినారు.

# నర్సంపేట వార్త

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వ 2 సంవత్సరల పాలనలో పర్శనాయక్ తండ గ్రామంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్ర వ్యాప్తంగా అమలావుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా సారయ్య తెలిపారు. ఎమ్మెల్యే దొంతి నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అజ్మీరా శంకర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర క్రాంతికుమార్, నర్సంపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ కొర్ర శోభన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర చేతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొద్దంత కుండపోత

### -ఉక్కిరి.. బిక్కిరి అవుతున్న నియోజకవర్గ ప్రజలు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నర్సంపేట డివిజన్‌లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పొద్దంత ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో నర్సంపేట పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలో పంట చేలు నీట మునిగి పోయాయి. దీంతో రైతులు భారీగా నష్టపోయారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని మాదన్నపేట రోడ్డు, ద్వారకపేట రోడ్డు, ఎన్టిఆర్‌నగర్ ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. తుఫాను ప్రభావంతో వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో 18.3 సెంమీ. వర్షాపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా వర్షానికి మాదన్నపేట గ్రామానికి చెందిన గాదగోని సుదర్శన్ అనే రైతు నాలుగు ఎకరాల వరిపంట నీటిపాలైంది. ఇంకా వర్షం ఉధృతం అయ్యే అవకాశం ఉన్నందున నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

## లక్కీ స్కీమ్స్ పేరుతో మోసాలు

### -దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నర్సంపేటలో కొంత మంది లక్కీ స్కీమ్‌ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు ప్రజలకు సూచనలు ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన నామాల అనిల్ అనే వ్యక్తి శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో, అదేవిధంగా కరుణ ఎంటర్‌ప్రైజెస్ లక్కీస్కీమ్ అనే పేరుతో, గొట్టిముక్కుల రమనాథం, పల్నాటి కరుణలు కలిసి ఈ స్కీమ్‌ల పేరుతో 1999 మంది సభ్యులను చేర్చుకుంటామని 1 నుండి 1999 మంది సభ్యులందరికి ప్రతీ నెల లక్కీ డ్రా తీస్తామని స్కీమ్ కాల పరిమితి 20 నెలలు ఉంటుందని ప్రతి నెల రూ.1000 వసూలు చేస్తున్నారన్నారు. ప్రతి నెల పది మందికి టీవీ, ఫోన్, వాషింగ్‌మిషన్, ఫ్రిడ్జి, బైకు, వాటర్ ప్యూరియర్ బంగారు ఆభరణాలాంటి బహుమతులు ఇస్తామని, అదేవిధంగా ప్రతి ఐదు నెలలకు ఒకసారి ఒకరికి కారు బహుమతి ఇస్తామని తెలుపుతూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇలా ఎంతో మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేస్తున్నారని తెలిపారు. స్కీమ్‌లో చేరిన ఒక సభ్యుడు మధ్యలో స్కీమ్ నుండి తొలగిపోతే అప్పటి వరకు కట్టిన డబ్బులు ఇవ్వమని నమ్మబలికి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచనలు ఇస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కొంత మంది వైట్ కాలర్లు లక్కీ డ్రా నిర్వాహకుల నుంచి రూపాయలు లక్షా 40వేలు వసూలు చేసినట్లు తెలిసింది. వైట్ కాలర్లు తొలుత లక్కీ డ్రా నిర్వాహకుడిని 7లక్షలు డిమాండ్ చేయగా నేను ఒక్క రూపాయి కూడా ఇవ్వను ఏమ్ చేసుకుంటారో చేసుకోపొండని ప్రతిఘటించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా వైట్ కాలర్లు తమ వద్ద తీసుకున్న లక్షా 40వేలు ఇప్పించాలని పోలీసులను కోరినట్లు సమాచారం. ఇట్టి విషయం నర్సంపేటలో చర్చనీయాంశంగా మారింది.

## తుఫాను ప్రభావంతో రైతులకు అపార నష్టం

### -లబోదిబో మంటున్న అన్నదాతలు

నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా తుఫాను ప్రభావంతో బలంగా వీస్తున్న గాలుల వర్షాలతో వరి, మక్కజొన్న, పత్తి పంటలు వందల హెక్టార్లలో దెబ్బ తినడంతో పాటు పూర్తిగా నేలపై వాలిపోయాయి. మండలంలోని అన్ని గ్రామాల లో ప్రజలు రెండు రోజులుగా బిక్కుబిక్కుమంటూ ఇంట్లోనే జీవనం గడుపుతున్నారు. మరోపక్క ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందనే సమయంలో తుఫాన్ కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో అన్నదాతలు లబోదిబోమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ తుఫాను మరో 48 గంటలు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేయడంతో పాటు స్థానిక రెవిన్యూ అధికారులు సైతం ప్రజలకు తెలియజేయడంతో ప్రజలు రైతులు తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారు. వరి చేలు వందల ఎక్కరాల్లో నీట మునగడంతో పాటు ఇంకో 20 రోజుల్లో కోతకు వస్తుందని సమయంలో మోంథా తుఫాన్ రూపంలో వరిచేలంతా గింజలు రాలి పంటలు పూర్తిగా నేలకొరిగాయి ఈ సంఘటనతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలు సైతం పూర్తిగా దెబ్బ తిన్నాయి. కూసిన మొక్కజొన్న పంటను రైతులు విక్రయించేందుకు తేమ శాతాన్ని తగ్గించడానికి అక్కడక్కడ ఆరపోయడంతో ఆ మొక్కజొన్న కల్లాలు సైతం పూర్తిగా నీట మునిగి తడిసి ముద్దయ్యాయి. తమ కష్టాన్ని నష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలని రైతన్నలు బిక్కుబిక్కుమంటూ లబోదిబోమంటూ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత శాఖ అధికారుల ద్వారా పంట నష్టాన్ని అంచనా వేసి అన్నదాతలకు నష్టపరిహారాన్ని అందించడం తోపాటు తడిచి ముద్దయిన వరి ధాన్యాన్ని మక్కా జొన్నను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్ భీభత్సం-నెక్కొండలో రాకపోకలకు అంతరాయం

నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త



నెక్కొండ మండలంపై మొంథా తుఫాన్ విరుచుకుపడింది. మంగళవారం రాత్రి మొదలైన వర్షం బుధవారం వరకు కురిసిన భారీ వర్షాలతో మండలవ్యాప్తంగా చెరువులు, వాగులు పొంగిపొర్లాయి. పలు గ్రామాల్లో చెట్లు కూలిపోవడంతో రహదారులు మూసుకుపోయాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో చాలా గ్రామాలు చీకటిలో మునిగిపోయాయి. బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం ప్రకారం నెక్కొండ మండలంలో 246 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్ష బీభత్సంతో వెంకటాపురం, గుండ్రపల్లి, పెద్దకోర్పోలు, అప్పల్‌రావుపేట, నాగారం, చంద్రుగొండ తదితర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.నాగారం గ్రామంలోని బుడిగ జంగాల కాలనీలో ఇళ్ళలోకి వర్షపు నీరు ప్రవేశించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఇళ్ళ పైకప్పులు కూలి నష్టం సంభవించినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో లావణ్య, ఎస్సై మహేందర్ రెడ్డితో పాటు పోలీస్, రెవిన్యూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## చోరీలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



పలు ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని నర్సంపేట పోలీసులు అరెస్టు చేసి బుధవారం జైలుకు పంపారు. స్థానిక సిఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం మండలం ఈర్యతండాకు చెందిన బాదావత్ రాములు అనే వ్యక్తి హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక పోవడంతో దొంగతనాలకు పాల్పడ్డాడు. గత సంవత్సరం వరంగల్ పట్టణంలోని పోస్టాఫీస్ ఎదురుగ గల ఒక ఆటోను దొంగలించాడు. నర్సంపేట శివారులోని ఓ వ్యవసాయ బావి వద్ద కరెంటు మోటర్‌ను దొంగలించాడు. గత వారం హైదరాబాద్, మేడిపల్లి పరిధిలో ఆటోను దొంగలించి తన తండాకు వచ్చాడు. బుధవారం దొంగలించిన ఆటోలోనే నర్సంపేటకు వస్తుండగా మెడికల్ కళాశాల సమీపంలో పట్టుకొని ప్రశ్నించగా తాను చేసిన దొంగతనాలను ఒప్పుకున్నట్లు తెలిపారు. సీఐతో పాటు ఎస్ఐ అరుణ్‌కుమార్‌లు ఉన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాంబశివరావు

ఖానాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మొంథా తుఫానుతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ఉధృతం కాకుండా చొరవ చూపాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాంబశివరావు సూచించారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుఫాన్ కారణంగా వర్షాలు బాగా కురుస్తున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు సక్రమంగా జరగాలని కోరారు. పిహెచ్‌సి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

## కూలర్ వైరు తగిలి చిన్నారి మృతి

**రేగొండ అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



రేగొండ మండలం ఆర్జీ తండా గ్రామంలో ఇంట్లో ఉన్న ఎయిర్ కూలర్ వైరు తగిలి ఓ చిన్నారి మృతి చెందింది. గ్రామానికి చెందిన బానోతు వీరు ప్రియాంకల కూతురు అంజలి (4) ఇంట్లో ఉన్న కూలర్ వైరు ఒకటి కరెంటు బోర్డులో ఒకటి కిందపడి ఉండడంతో ఆడుకుంటూ వెళ్లి ముట్టుకుంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో చిన్నారి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలు తండ్రి వీరు ఫిర్యాదు మేరకు రేగొండ ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చిట్యాల, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



వర్షాల వల్ల పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం రూ 20 వేల ఆర్థిక సహాయం ఎకరాకి అందించాలని పత్తి రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చింతల రజనీకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామంలో పత్తి రైతు సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన గ్రామ అధ్యక్షులుగా గుడిగాల సుమన్, సమ్మయ్య, కార్యదర్శిగా బురగాని రాజు లను ఏకగ్రీవంగా ఎటుకున్నట్లు చెప్పారు. అనంతరం రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రూ 2 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి, చేతులు దులుపుకుందని ఆరోపించారు. పూర్తిస్థాయిలో రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో లటిక రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల నమ్మకాన్ని ప్రదర్శించవద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**తేజస్విని జూనియర్ కాలేజీలో షీ టీం అవగాహన సదస్సు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి షీ టీం, భరోసా సిబ్బంది సంయుక్తంగా తేజస్విని జూనియర్ కాలేజీలో విద్యార్థినుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..మహిళలు, విద్యార్థులు ఒంటరిగా ప్రయాణించే సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే మౌనంగా ఉండకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల నమ్మకాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. అదేవిధంగా మానవ అక్రమ రవాణా, మహిళా భద్రత, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, సైబర్ సెక్యూరిటీ సేవలపై అవగాహన కల్పించారు. ఎటువంటి ఆపద ఎదురైనా 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా షీ టీం వాట్సాప్ నంబర్ 8712658162 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకోవడం అవసరం అని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ ఇర్ఫాన్, శ్రీనివాస్, భరోసా టీం భూపాలపల్లి సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. జిల్లాలో సహకార సంఘాలు, డీఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

**బార్ అసోసియేషన్ వ్యాఖ్యలను**

# ఖండించిన సింగరేణి అధికారుల సంఘం

**భూపాలపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



సింగరేణి భూపాలపల్లి జిఎం పై జిల్లా బార్ అసోసియేషన్ చేసిన ఆరోపణలను కోల్ మైన్స్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం అవసరాల నిమిత్తం సింగరేణి స్థావరం పరిధిలోని కొన్ని భవనాలను ఇతర ప్రభుత్వ విభాగాలకు అప్పగించడం సహజమైన చర్యని ఇప్పటికే పైలెట్ కాలనీ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కోర్టు సముదాయంగా ఉపయోగించడానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది, అధికారుల బంగ్లాలు ఉన్న కాలనీలోని క్వార్టర్స్ ను ఖాళీ చేయించి న్యాయమూర్తుల వసతి కోసం ఇవ్వడం బంగ్లాలో ఉన్న గెస్ట్ హౌస్ను మైనార్టీ పాఠశాలకు ఇవ్వడం సుమారు 70కి పైగా క్వార్టర్స్ ను ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగిందని.. కాబట్టి బార్ అసోసియేషన్ సింగరేణి కమ్యూనిటీ హాల్ను జిల్లా కోర్టు కాంప్లెక్స్ కు ఇవ్వాలనే ప్రతిపాదన చేయడం, అంతేకాకుండా దానిపై సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం అనుచితమని సింగరేణి అధికారుల సంఘం స్పష్టం చేసింది. , భూపాలపల్లి ప్రాంత జనరల్ మేనేజర్ గారిపై చేసిన ఆరోపణలను సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బార్ అసోసియేషన్ ను కోరింది. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ప్రాంతీయ అభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాల పట్ల కట్టుబడి ఉందని ఇలాంటి నిరాధార ఆరోపణలు సిబ్బందిలో నిరుత్సాహం కలిగించే అవకాశం ఉందని కోల్డ్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ పేర్కొంది.

# సమన్వయం ద్వారా అమలులో వేగం పెంచాలి

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి**

**సునీల్ కుమార్**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్‌కుమార్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి జాడి బాపురావు పాల్గొన్నారు. ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్‌కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో ఉద్యాన శాఖ తరపున అమలవుతున్న వివిధ పథకాల ప్రయోజనాలు, భౌతిక లక్ష్యాలు, రైతులకు చేరే మద్దతు, అలాగే శాఖల సమన్వయం ద్వారా అమలులో వేగం పెరగాలని సూచించారు. జిల్లా కోఆపరేటివ్ అధికారి వాలియా నాయక్ మాట్లాడుతూ, ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (శితిదిళీ)కు గౌరవ ఏపీసీ నిర్దేశించిన విధంగా 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, మండలాల వారీగా రైతుల అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు పథకాల లక్ష్యాలు, రాయితీలు, ప్రయోజనాలు, రైతులకు అందే లబ్ది గురించి ప్రజెంటేషన్ రూపంలో వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, సహకార సంఘాల సీఈఓలు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నీట మునిగిన పంట పొలాలు

చిన్నగూడూరు,అక్టోబర్29,ప్రభాతవార్త:



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతన్నలను నిండా ముంచాయి. పంట చేతికందే సమయంలో అకాలవర్షం రైతుల ఆశలపై నీళ్ల చల్లింది. పత్తిలో నీరు చేరి పత్తి నల్లబారిపోయింది. మిరప తోట నీటిలో మునుగడంతో నెలకొరిగాయి. చిన్నగూడూరు మండల కేంద్రం నుండి పగిడిపల్లికి మధ్య జిన్నెలవాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మొంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నందున ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని అధికారులు ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నారు.

## అకాల వర్షంతో అతలాకుతలం

**-నేలవాలిన పంటపొలాలు**

**-రోడ్డుపై చేరిన వరదప్రవాహం**

గార్ల,అక్టోబర్29,ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేని వర్షానికి ప్రజలు అతలాకుతలం అయ్యారు. వరదనీరు రోడ్లపై చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులకు డోర్నకల్ రహదారి మార్గంలో బంధంవాగు, గోపాలపురం సమీపంలోని గంగమ్మ ఒడి వద్ద వాగు వరద నీరు రోడ్డుపై ప్రవహించడంతో గార్ల-గోపాలపురం గ్రామాల మాజీ సర్పంచ్‌లు రమేష్, సరస్వతిలు సిబ్బందితో కలసి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గార్ల పెద్దచెరువు మత్తడి పోస్తుంది. వరి, పత్తి, మిరప పంటలు భారీ వర్షాలకు నెలకొరిగాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగెలు తెగిపోవడంతో వరదలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది మరామత్తులు చేపట్టారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నందున ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని అధికారులు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. గార్ల రైల్వేస్టేషన్‌లో సీఐ భూక్యా రవికుమార్ ఎస్సై సాయికుమార్‌తో కలసి పరిశీలించారు.



## మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త




రానున్న 24 గంటల్లో మొంథా తుఫాన్ పట్ల మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ముప్పు కృష్ణ మండల ప్రజలకు కోరారు ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపిన మొంథా తుఫాను కారణంగా రాగల 24 గంటల్లో పలు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ భారీ వర్షాలు వరంగల్ జిల్లాలో సైతం కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసిందని ఈ తుఫాను పట్ల మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. వ్యవసాయ పొలాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. తుఫాను సమయంలో పంట కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. పాడి పశువులను సురక్షి త ప్రాంతాలకు తరలించి రక్షి ంచుకోవాలన్నారు. మండల ప్రజలతో పాటు రైతులు వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలను తాకకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో చెరువులు కుంటలు నిండుకుండలా నీటితో నుండి మత్తడి పడే అవకాశం ఉందని అలాంటి ప్రదేశాలకు వెళ్లకుండా దూరంగా ఉండడం మంచిదని ఆయన మండల ప్రజలకు సూచించారు. శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకుండా సురక్షి త ప్రాంతాలలోనే ఉండాలని ఆయన సూచించారు. వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు పంట పొలాల వద్ద ఉండే విషసర్పాలను గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు.మ్యాన్ హోల్స్ నీటి గుంతలు డ్రైనేజీలను గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు.తుఫాను సమయంలో ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే హెచ్చరికలను తప్పకుండా పాటించి సాధ్యమైనంత వరకు ఇంటిలోనే ఉండాలని కోరారు. ఈ ఆపత్కాల సమయంలో ప్రభుత్వ అధికారుల సూచనలను పాటించి సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు గాయాలు

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త





దుగ్గొం డి మండలం గిర్నిబావి వినాయక రైస్‌మిల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతిచెందగా భార్య గాయాలు పాలైన సంఘటన జ రి గిం ది . బుధవారం నర్సంపేట ప్రధాన రహదారిపై పీజీతండాకు చెందిన నూతనావత్ రాజేందర్(28) తన భార్య రజితతో పాటు నర్సంపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా వినాయక రైస్‌మిల్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రాజేందర్‌కు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలిసులు తెలిపారు. మృతుని భార్య రజితకు కూడా స్వల్ప గాయాలయ్యాయన్నారు. సంఘటన స్థలానికి దుగ్గొండి పోలీసులు వెళ్లి శవ పంచనామా జరిపారన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవ పంచనామా జరిపి కేసు దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఇంటి పెద్ద దిక్కు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



పశు సంపదను పెంపొందించుకోవాలని ఏడీ డా.రజిని అన్నారు. మండలంలోని తిమ్మంపేట డెయిరిఫామ్‌లో బుధవారం పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 280 గేదెలు, 10 ఆవులకు టీకాలు వేశారు. అనంతరం పశువులకు మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో పశువులకు వ్యాదులు రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డా.బాలకృష్ణ, నాగమణి, పశువైద్యాధికారి బాలాజీ, సిబ్బంది, పావని, గోపాలమిత్ర రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

బయ్యారం,అక్టోబర్29,ప్రభాతవార్త:



మండలంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి చెందిన ఉపాధ్యాయుడు ఎస్.కె మౌలా గుండెపోటుతో మృతిచెందిన ఘటన బయ్యారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ముస్తాఫానగర్‌కు చెందిన ఎస్.కె మౌలా(60)బయ్యారం ఎంపిపిఎస్ ఐజీ రోడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం 2.30గంటల సమయంలో విపరీతమైన గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగానే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, పలువురు ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు. మృతునికి భార్య బిస్మిల్లా, కూతురు ఆశ, కుమారుడు అజిత్‌లు ఉన్నారు. ఉపాధ్యాయుని మృతితో ముస్తాఫానగర్‌లో విషాదచాయలు అలుముకున్నాయి.

## భారీ వర్షానికి నెలకూలిన ఇల్లు

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్29,ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షానికి మహబూబాబాద్ జిల్లాలోని మల్యాల గ్రామంలో ఆవుల కృష్ణకు చెందిన ఇల్లు నేలకూలింది. తాము నివసిస్తున్న ఇల్లు కూలిపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని ఎక్కడ నివసించాలో తెలియడం లేదని కృష్ణ వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## ప్రయాణికులకు ఆపన్నహస్తం అందించిన సీఐ రవికుమార్

బయ్యారం,అక్టోబర్29,ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కారణంగా రైల్వే ట్రాక్‌పై నీరు నిలిచిపోవడంతో జిల్లాలో పలు రైళ్ల రద్దుఅయ్యాయి. స్టేషన్ గుండ్రాతిమడుగు వద్ద కోణార్క్ ట్రైన్ నిలిచిపోవడంతో ప్రయాణికులు మంచినీరు, ఆహార పదార్థాల కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ప్రయాణికులకు మేమున్నామంటూ బయ్యారం సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో స్థానికులు, సిబ్బందితో కలసి ప్రయాణికులకు బ్రెడ్, అరటిపండ్లు, బ్రెడ్, బిస్కెట్, వాటర్ బాటిల్స్ అందజేసి ప్రయాణికులకు అండగా నిలిచారు. ఈ మేరకు రైలు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైబూబి, ఇతర పోలీస్ సిబ్బంది, ఇతర నాయకులు వైఎస్ రెడ్డి, మల్లయ్య, కృష్ణ, కోటి, ఆశ, వెంకటేశ్వర్‌రావు, నరేందర్, సుమన్, మాధవరావు,సాయి, సైదులు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సాంబారులో బల్లి..!

**- అస్వస్థతకు గురైన విద్యార్థులు !!**

**- పాఠశాలలోనే వైద్యపరీక్షలు**

**- ఎలాంటి సమస్యలేదన్న వైద్యులు**

**- ప్రధానోపాధ్యాయురాలు నిర్లక్ష్యం అని తల్లిదండ్రుల ఆరోపణలు**

*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :*

బల్లిపడిన సాంబార్ అన్నం తిని పలువురు విద్యార్థులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురైన సంఘటన జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట ప్రాథమిక పాఠశాలలో నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. బచ్చన్నపేట మండలం పోచన్నపేట ప్రాథమిక పాఠశాలలో 105విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో భాగంగా భోజనం చేశారని, మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట వాళ్ల సాంబార్ పాత్రను శుభ్రంచేసే క్రమంలో మిగిలిన సాంబార్ అడుగున బల్లి కనబడడంతో ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణకు తెలుపగా అదేవిషయం మండల ఎంఈఓ ఇర్రి వెంకటరెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కాగా, ఎంఈఓ వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉండగా వచ్చిన సమాచారాన్ని కలెక్టర్‌కు అందించడంతో కలెక్టర్ విద్యాశాఖ, వైద్యశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, రెవెన్యూశాఖ అధికారులను అప్రమత్తం చేసి హుటాహుటిన పాఠశాలలోని 105 మంది విద్యార్థులకు వైద్యం అందేలా అప్రమత్తం చేశారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత విద్యార్థులు 105లో కొందరు విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లగా అక్కడ అస్వస్థత గురికావడంతో తిరిగి పాఠశాలకు తీసుకొచ్చి వైద్యపరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల అస్వస్థకు గురవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులపై ఆరోపణలు చేశారు. విద్యార్థులకు అస్వస్థకు గురైన విషయం బయటకు పొక్కకుండా కనీసం తల్లిదండ్రులకు కూడా సమాచారం అందించలేదని వారు ఆరోపించారు. పూర్తి నిర్లక్ష్యం పాఠశాల ఉపాధ్యాయులు ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. సుమారు 2 గంటల సేపు ప్రాథమిక వైద్యం అందించడంతోపాటు వైద్యులు ప్రత్యేకంగా పరిశీలించారు. ఎటువంటి ప్రమాదం లేదని నిర్ధారించారు. సాంబారులో బల్లిపడి విద్యార్థులు అస్వస్థ గురైన విషయం సమాచారం తెలుసుకున్న విద్యాశాఖ అడిషన్ డైరెక్టర్ సత్యనారాయణమూర్తి, డిఎం అండ్ హెచ్ఓ మల్లికార్జున్, తహసీల్దార్ రామానుజాచారి, ఎంపిడివో మమత బాయి, ఎస్ఐ హమీద్ పాఠశాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పాఠశాల హెచ్ఎం అమృత తోపాటు మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఈసందర్భంగా హెచ్చరించారు. వైద్యశాఖ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ శ్రీదేవి, బచ్చన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ సెంటర్ ఇంచార్జ్ డాక్టర్ సృజన, డాక్టర్ రాములు ఉన్నారు. అనంతరం డిసిహెచ్వో నరేందర్, డిఎం అండ్ హెచ్ఓ మల్లికార్జున్, సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం సాంబార్లో బల్లి పడిందని, ఈ విషయంపై విద్యార్థులకు ప్రథమ చికిత్స అందించామని, అత్యవసరమైన పరిస్థితి ఏ విద్యార్థులకు లేదని, వారికి సరైన వైద్యం అందించేదాకా డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఒకవేళ విద్యార్థుల పరిస్థితి తీవ్రంగా ఉంటే బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి, మరి పరిస్థితి తీవ్రమైతే జిల్లా కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉంటారని పిల్ల తల్లిదండ్రులు అధైర్య పడవద్దని ఆయన సూచించారు.





## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం బుధవారం న్యాయమూర్తులు పిబి. కిరణ్ కుమార్, పద్మ సాయి శ్రీలు మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అంతేకాకుండా వాటిని పరిరక్షించాలని, అప్పుడే పర్యావరణం బాగుంటుందన్నారు.

**-- మెగా హెల్త్ క్యాంపు...**

కోర్టు ఆవరణలో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, ఉద్యోగులకు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు, డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, డాక్టర్ శైలజలు న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి రాకముందే జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ బి. కిరణ్, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.





# తొర్రూరు వార్త



## మొంథా తుఫాన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

**సహాయక చర్యలలో నిమగ్నమైన ఎస్సై కరుణాకర్,కార్యదర్శి లక్ష్మీకాంత్**

*ఇరుగుర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త*

మొంథా తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయి ముందస్తుగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ తరంగిణి ఎస్సై కరుణాకర్ ప్రజలకు సూచించారు బుధవారం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో చెరువులు కుంటలు వాగుల వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేశారు ఇనుగుర్తి మండల కేంద్రంలోని భోయినని బజారు,నెక్కొండ రోడ్డు వైపు 20 ఇండ్లకు వరద ముప్పు ఉండగా అది గమనించిన ఎస్సై కరుణాకర్ జెసిబి సహాయంతో నీటిని మళ్ళించారు



అదేవిధంగా మసీదు సమీపంలో రోడ్డుకు లోతట్టులో ఉన్న సుమారు 20కి పైగా ఇళ్లలోకి వరద నీరు చేరి మునిగిపోవడంతో అప్రమత్తమైన పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ   ్మకాంత్ జెసిబి వాహనం ఏర్పాటు చేసి రోడ్డు ప్రక్కన తాత్కాలికంగా కాల్వను త్రవ్వించి నీటిని మళ్ళించడం తో పెను ప్రమాదం తప్పి అంతా ఊపిరి పీల్చుకున్నారు కోమటిపల్లి గ్రామంలో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో తాసిల్దార్ తరంగిణి సహాయక చర్యలు చేపట్టారు,చిన్న ముప్పారం నుండి లక్ష్మీ   ్మపురం వైపు వెళ్ళు వాగు పొంగడంతో అలాగే మండలం నుండి సీతారాంపురం వైపు వెళ్ళు రహదారిలో ఉన్న వాగు,మరియు మండల కేంద్రం నుండి తొర్రూర్ వైపు వెళ్ళు ప్రధాన రహదారిపై చిన్ననాగారం గ్రామ చెరువు ముత్తడి పోయడంతో వాగుల చింత వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది ఎస్సై కరుణాకర్ ఆధ్వర్యంలో బారి కేడ్లు ఏర్పాటుచేసి వరద ప్రవాహం తక్కువ అయ్యే వరకు రాకపోకలు సాగించవద్దని బందోబస్తు ఏర్పాటు చేశారు అలాగే వాతావరణ శాఖ ఇంకా 24 గంటలు భారీ వర్షాలు ఉన్నాయని హెచ్చరించడంతో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావొద్దని ప్రజల అప్రమత్తంగా ఉండాలని సహాయం కోసం మండల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తామని తాసిల్దార్ తరంగిణి ఎస్సై కరుణాకర్ స్పష్టం చేశారు

## మళ్లీ అదే చోట తెగిన కెనాల్

*ఇనుగుర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త*

మండలంలోని మిట్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని మర్రికుంట తండా సమీపంలో లైన్ తండా వద్ద ఎస్సారెస్పీ కెనాల్ కు భారీ వర్షాలతో బుధవారం గండి పడింది కాగా గతంలో మరియు పోయిన సంవత్సరం ఇక్కడే మరమ్మత్తులు చేపించారు దీంతో ఒకేచోట మూడుసార్లు తెగడంతో చేసిన మరమ్మత్తు పనులు వాటి నాణ్యత పై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తూ విమర్శలు చేస్తున్నారు



## మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

మహముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన జనరల్ బాడీ, రిఫరీ అభివృద్ధి, మోడ్రన్ కబడ్డీపై క్రీడాకారులకు అవగాహన సదస్సుల గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా పసుల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా పక్కల రాజబాబులకు నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు మాట్లాడుతూ..జిల్లా ఉత్తమ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నుండి జంగిడి వినీత్, లావుడియా సారయ్య, బొక్క శ్రీధర్, గంగారాం శ్రీనివాస్ నాయక్, బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్థగత ఎన్నికల్లో గెలుపే దిశగా ముందుండాలి

మహముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షునిగా కంపే రాజు, ఉపాధ్యక్షుడిగా అల్లి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా బౌతూ శశి కుమార్, కార్యదర్శిగా మండపు ప్రభాకర్, కోశాధికారిగాడలేళ్ల జక్కయ్య, అధికార ప్రతినిధిగా జంజర్ల పూల శేఖర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా పొలం రాజశేఖర్‌లను ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుట్టపాక రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వీరస్వామి, సీనియర్ నాయకులు, ఉప్పుల వెంకటయ్య, గట్టు సమ్మయ్య, శ్రీపతి శంకర్, ఉమల్ల సంతోష్, లక్షి ్మ మల్లు, లేల రవి, పెద్దల స్వామి, పిట్టల స్వామి, వేముల లింగయ్య, శ్రీపతి శంకర్, ముత్యాల శంకర్, దూలం శంకర్, ముక్కెర రమేష్, మరియు,యువజన కాంగ్రెస్ నాయకులు, గాదె రవీందర్ మాడం ప్రసాద్, కొండ గొర్ల, అశోక్, మారుపాక రాజేంద్రప్రసాద్, చిర్ర ప్రశాంత్, చిర్రా శ్రీధర్, బొడ్డు సిద్ధార్థ, తై నేని శ్రీనివాస్, కుర్ర కిట్టు, వేముల మధుకర్, మారగోని మహేష్, చిర్ర వంశీ, చిర్రా భాస్కర్, గట్టు లక్ష ్మణ్, జాడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ స్కీమ్స్ పేరుతో మోసాలు

### -దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త


నర్సంపేటలో కొంత మంది లక్కీ స్కీమ్‌ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు ప్రజలకు సూచనలు ఇచ్చారు. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన నామాల అనిల్ అనే వ్యక్తి శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో, అదేవిధంగా కరుణ ఎంటర్‌ప్రైజెస్ లక్కీస్కీమ్ అనే పేరుతో, గొట్టిముక్కుల రమనాథం, పల్నాటి కరుణలు కలిసి ఈ స్కీమ్‌ల పేరుతో 1999 మంది సభ్యులను చేర్చుకుంటామని 1 నుండి 1999 మంది సభ్యులందరికి ప్రతీ నెల లక్కీ డ్రా తీస్తామని స్కీమ్ కాల పరిమితి 20 నెలలు ఉంటుందని ప్రతి నెల రూ.1000 వసూలు చేస్తున్నారన్నారు. ప్రతి నెల పది మందికి టీవీ, ఫోన్, వాషింగ్‌మిషన్, ఫ్రిడ్జి, బైకు, వాటర్ ప్యూరియర్ బంగారు ఆభరణాలాంటి బహుమతులు ఇస్తామని, అదేవిధంగా ప్రతి ఐదు నెలలకు ఒకసారి ఒకరికి కారు బహుమతి ఇస్తామని తెలుపుతూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇలా ఎంతో మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేస్తున్నారని తెలిపారు. స్కీమ్‌లో చేరిన ఒక సభ్యుడు మధ్యలో స్కీమ్ నుండి తొలగిపోతే అప్పటి వరకు కట్టిన డబ్బులు ఇవ్వమని నమ్మబలికి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.

## తుఫానుతో రైతన్నల కన్నీళ్ళ గోస

కేసముద్రం, అక్టోబర్ 29, ప్రభాతవా

త్తుఫాను ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అతలాకుతమవుతున్నారు. ముఖ్యంగా రైతులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి పండించిన పంట చేతికి అందే క్రమంలో ఒక్కసారిగా తుఫాను ప్రభావం వల్ల





పత్తి వరి. మిగతా ఇతర పంటలు పూర్తిగా నీలమట్టమయ్యాయి. దీనితో రైతులు కన్నీరు మున్ని రవుతున్నారు. మండలంలో కల్వల.పిక్లా తండా. నారాయణపురం. ఉప్పరపల్లి ధర్మసరి కేసముద్రం విలేజ్ కాట్రపల్లి అర్పణ పల్లి ఇంటికన్నె పెనుగొండ గ్రామాల్లో రైతులు పండించిన పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. చెరువులు వాగులు కుంటలు పొంగి పొర్లడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ స్తంభాలను తోకరాదని చెట్ల కింద నిలువకూడదని ఆత్య అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని చిన్నపిల్లలను బయటికి పంపించవద్దని సీఐ సత్యనారాయణ ఎస్సై క్రాంతి కుమార్ తెలియజేశారు.

## ఏజెన్సీలో మొంథా తుఫాన్ బీభత్సం

### నేలకొరిగిన భారీ వృక్షాలు

### తృటిలో తప్పిన ప్రమాదం


కొత్తగూడ అక్టోబర్ 29 ప్రభాత వార్త

మండలంలో ముంథా తుఫాన్ బీభత్సంతో రాళ్ళ తోట్టే వాగు, నర్సంపేటకు వెళ్లే ప్రధాన రహదారి లోని గుంజేడు వాగు , గ్యాద వాగు, ఇల్లందుకు వెళ్లి బుర్కపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అధికారుల అప్రమత్తమై అటువైపుకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. గుంజేడు ముసలమ్మా దేవాలయం సమీపంలో ఆటో కార్ పై వృక్షం కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో చెట్లను తొలిగించారు. కారు మబ్బులు కమ్ముకొని వర్షం రావడం తో గ్రామాలన్నీ చీకటిమయమయ్యాయి. గుంజేడు సమీపంలో ప్రధాన రహదారిపై చెట్లు కులాయన్న సమాచారంతో ఎస్సై రాజకుమార్ తో పాటు , గ్రామపంచాయతీ సిబ్బంది, అక్కడికి వెళ్లి కూలిన చెట్లను తొలగించే క్రమంలో రోడ్డు నిలిచిపోయిన వాహనాల పక్కన నిలుచున్నారు. ఒక్కసారి గా చెట్టు నిలిచి ఉన్న కారు, అటో పై కూలింది. ఒక్కసారిగా అందరు దూరంగా వెళ్లడంతో పలువురు ప్రమాదం నుండి బయట పడ్డారు.





వాహనాల్లో ఉన్న వారు కూడ అంతకు ముందే బయటకు రావడంతో ఎవరికి ఏమి కాలేదు. కారు అద్దం పగిలిపోయింది. నర్సంపేట నుండి వస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్ లో వున్న విద్యార్థులను దించి వేరే వాహ నాలు ఎస్ ఐ రాజ్ కుమార్ ద్యార్థులను తరలించారు. జే సిపి సహాయంతో చెట్లను తొలగించి రాకపోకలకు అంతరాయం కలుగకుండా ఎస్సై చేశారు.






## వర్షం తో ఆగమాగం ..

### పొంగి పొర్లిన వాగులు, కాలువలు ..

### కూలిన చెట్లు...

### విరిగిన స్థంబాలు ..

### విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ..

### ఒరిగిన వరి...

### నీటి పాలైన ధాన్యం

గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మోంథా తుఫాన్ కారణంగా బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మండలం లోని గ్రామాలన్నీ జలమయమయ్యాయి. వర్షంతో పాటు బలమైన గాలులు వీస్తుండడంతో పలు గ్రామాల్లో వరి పంట ఒరిగిపోయింది. రైతులు రోడ్లపై ఆరబోసుకున్న




ధాన్యం, మక్కలు వరద నీటికి కొట్టుకుపోయాయి. కొన్ని గ్రామాల్లో చెట్లు కూలిపోగా విద్యుత్ స్థంభాలు విరిగిపోయాయి. ఈ కారణంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గూడూరులో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచి పోగా రాత్రి 8 గంటల వరకు కూడా సరఫరా పునరుద్దరణ జరగలేదు. గూడూరుతో పాటు మరికొన్ని గ్రామాలు కూడా అంధకారంలో ఉండిపోయాయి. భారీ వర్షం వల్ల పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు మరోమారు అలుగులు పోస్తున్నాయి.



పాకాల వాగు ప్రవాహ ఉధృతి పెరిగింది. పట్టణ శివారులో వాగు వంతెనపై నుండి పొంగి ప్రవహించడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. వాగు అవతలి గ్రామాలతో మండల కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి. వాగు ప్రవాహ ఉధృతిని పోలీస్, ఐబీ, రెవిన్యూ అధికారులు పరిశీలించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మండలంలో బుధవారం కురిసిన వర్షం 10 సెం మీ గా నమోదైనట్లు సమాచారం.





# ఎడతెరిపిలేని భారీ వర్షం

**- లోలెవల్ బ్రిడ్జీలపైనుంచి ప్రవహిస్తున్న నీరు**

**- ప్రజలను అప్రమత్తంచేసిన అధికారులు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో బుధవారం ఉదయం నుంచి తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షంతో అక్కడక్కడ లో లెవల్ బ్రిడ్జీలపైనుంచి వర్షం నీరు ప్రవహిస్తుండడంతో ఎక్కడివాహనాలు అక్కడే నిలిచిపోయాయి. అదేవిధంగా జనగామ మండలం చిటకోడూరు డ్యాం నాలుగు గేట్లు ఎత్తి నీటిని వదలడంతో చీటకోడూరు ఎస్సీకాలనీ వద్దగల లోవెల్ రోడ్డునుంచి వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో ఈరహదారిలో ప్రజల రాకపోకలను బంద్‌చేశారు. అదేవిధంగా ఉదయం నుంచి కరుస్తున్న వర్షాలకు జనగామ-హుస్నాబాద్ మెయిన్‌రోడ్డు, గానుగుపహాడ్ గ్రామం వద్ద తాత్కాలికంగా ఏర్పాటుచేసిన మట్టిరోడ్డు వరదకు కొట్టుకొనిపోయే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు రోడ్డుమూసివేసి బారికేడ్లు ఏర్పాటు చేసి రహదారిని దారిమళ్లించారు. అలాగే జనగామ జిల్లాకేంద్రంలోని గ్రేయిన్‌మార్కెట్ వద్ద భారీగా వర్షపు నీరు చేరడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. వాహనాలుకూడా సగం వరకు నీటిలో మునిగిపోయేంత వరకు నీరు చేరడం, ఇండ్లలోకి నీరుకూడా వస్తుండడంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



తుఫాన్ ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో ఉండే పాఠశాలలోని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే జిల్లావిద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుని పాలకుర్తి మండలం ఎంపీపీఎస్ రామవరం, కొడకండ్ల జెఎల్ ఎక్సలెన్స్ స్కూల్, తరిగొప్పుల జడ్పీహెచ్ఎస్, ధర్మకంచ ఎంపీపీఎస్, ఎర్రకుంటతండా, ఎంపీయుపీఎస్ చీటకోడూరు లోని ప్రైమరీ స్కూళ్లకు బుధవారం హాఫ్‌డే సెలవు ప్రకటించారు.

**-జాతీయరహదారిపై భారీగా వరదనీరు.. దారిమళ్లించిన అధికారులు..:**

జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు రవళి నర్సింగ్ హోమ్ నుంచి సెయింట్ మెరిస్ స్కూల్ వరకు మెయిన్ రోడ్డుపై నుండి మోకాళ్ళ ఎత్తులో వాటర్ ప్రవహిస్తూన్న సందర్భంగా పోలీసులు హైదరాబాద్ రోడ్డు మూసివేసి బ్యారికేడ్స్ ఏర్పాట్ చేశారు. ఈసందర్భంగా వాహనాలను సూర్యాపేట రోడ్డు నుండి నెల్లుట్ల బ్రిడ్జి బై పాసు నుండి హైదరాబాద్‌కు పంపించే ఏర్పాటు చేశారు.

**- తుఫాన్ ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి..: జిల్లా కలెక్టర్**

వాతావరణ శాఖ జనగామ జిల్లాకి ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరిధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్29, ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నందున అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అయితే తప్పా ప్రజలకు బయటకు రావోద్దన్నారు. వరి, పత్తి తడువకుండా జాగ్రత్తలు తీసుకునేలా రైతులకు సమాచారం



అందించాలని తెలిపారు. వర్షాలు తగ్గేవరకు రైతులు పశువులను మేతకు తీసుకెళ్లవద్దని సూచించారు. ప్రజలు జలపాతాలు, చెరువులు, కుంటలు, కెనాళ్ల వద్దకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లో లెవల్ వంతెనలు, జలాశయాలు, డ్యామ్‌లు తెగిపోకుండా ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాలని సంబందిత అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో విషజ్వరాలు ప్రబలకుండా జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. ప్రతినిత్యం అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది కచ్చితంగా వారి ప్రధాన కార్యస్థానంలోనే ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

**-కంట్రోల్‌రూం ఏర్పాటు:**

భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాలు, వరదల వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా కంట్రోల్ రూం నెంబర్ 7995074803 నెంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. పిర్యాదు అందిన వెంటనే సహాయక చర్యలు తీసుకొని సంబందిత సిబ్బందికి సమాచారం అందించి నష్టనివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

# రహదారుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. వాతావరణ శాఖ జిల్లా కి రెడ్‌అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలోని పలుప్రాంతాలను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హన్మకొండ-హైదరాబాద్ హైవే మార్గంలో గల రఘునాథపల్లి



బ్రిడ్జివద్ద వర్షపు నీరును పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని, ఆగకుండా తగు చర్యలు తీసుకోని రవాణా పరంగా ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే జనగామ పట్టణంలో ఎక్కడ కూడా వర్షపు నీరు ఆగకుండా ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులు చేపట్టి పూర్తి చేయాలి

**ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు రిటైర్డ్ ఐఏఎస్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలుచోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మేడారం అమ్మ వాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి, పి ఆర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి మరియు మహదేవ్‌పూర్ - 1, 2 డివిజన్‌ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు-వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు. జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల సిబ్బంది 24బై7 అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నుండి చాలా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదుపొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దుచెరువుల బండల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలిరహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలిశిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షి త ప్రాంతాలకు తరలించాలిఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్ర, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.